neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త

తెలుగు దిన పత్రిక

NEELAGIRI VARTHA TELUGU DAILY

తెలంగాణ ఎడిటర్ : గుంటోజి విష్ణుమూర్తి, 22 సోమవారం జూన్ 2026 సంపుటి : 20 సంచిక :281 పేజీలు 12 వెల : 5/-

## ముంబైలో మళ్లీ కరోనా కేసుల కలకలం!

### ముంబైలో విజృంభిస్తున్న కోవిడ్, స్వైన్ ఫ్లూ కేసులు

### రుతుపవనాల ఆలస్యంతో శ్వాసకోశ ఇన్ఫెక్షన్ల పెరుగుదల

తీవ్ర జ్వరం, దగ్గు లక్షణాలతో ఆసుపత్రులకు పోటెత్తుతున్న రోగులు

యాంటీబయాటిక్స్ వాడొద్దని, జాగ్రత్తలు పాటించాలని వైద్యుల సూచన

రుతుపవనాల రాక ఆలస్యం కావడంతో ముంబై నగరం వైరల్ వ్యాధుల గుప్పిట్లో చిక్కుకుంది. ముఖ్యంగా గత కొన్ని వారాలుగా కోవిడ్-19, స్వైన్ ఫ్లూ ఇన్‌ఫ్లుయెంజా వంటి శ్వాసకోశ ఇన్ఫెక్షన్ల కేసులు గణనీయంగా పెరిగాయి. దీంతో నగరంలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రులు రోగులతో కిటకిటలాడుతున్నాయి.

## డాక్టర్ మనోహర్ హాస్పిటల్ లో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని డాక్టర్ మనోహర్ హాస్పిటల్ లో ఓం శాంతి సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు నిర్వహించినారు అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని జూన్ 21, ఆదివారం రోజున ప్రత్యేక యోగా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు వివిధ యోగ ఆసనాలు వేసి కార్యక్రమం చేశారు ఆరోగ్యకరమైన జీవనశైలికి యోగా ఎంతో ఉపయోగకరమైనది. ఈ కార్యక్రమంలో పాల్గొని యోగా యొక్క ప్రాముఖ్యతను తెలుసుకొని ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి తోడ్పడతవని డాక్టర్ మనోహర్ తెలిపారు ఇచ్చట ఓం శాంతి సభ్యులు ప్రజాప్రతినిధులు ప్రజలు హాస్పిటల్ సిబ్బంది రెడ్డి మహేష్ ప్రశాంత్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.







## మార్షల్ ఆర్ట్స్‌లో శ్రీ చైతన్య విద్యార్థి ఘనత..

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

- ప్రతిష్టాత్మక బ్లాక్ బెల్ట్ సొంతం
- విద్యార్థికి యాజమాన్యం ఘన సత్కారం

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని కరాటే గ్రేడింగ్ పరీక్షల్లో వేములవాడకు చెందిన విద్యార్థి అద్భుత ప్రతిభ కనబరిచి బ్లాక్ బెల్ట్ సాధించినట్టు రాజన్న సిరిసిల్ల ఒకినావా స్పోర్ట్స్ కరాటే అకాడమీ ఫౌండర్, మాస్టర్ అబ్దుల్ మన్నాన్ తెలిపారు. కరీంనగర్ పట్టణంలోని ఇంగ్లీష్ యూనియన్ స్కూల్‌లో ఆదివారం ఒకినావా మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఈ పోటీలు నిర్వహించారు.వేములవాడ ఒకినావా స్పోర్ట్స్ కరాటే అకాడమీ మాస్టర్ అబ్దుల్ మన్నన్ పర్యవేక్షణలో శిక్షణ పొందుతున్న శ్రీ చైతన్య పాఠశాల పదో తరగతి విద్యార్థి దూలం యశ్వంత్ ఈ పరీక్షల్లో తన సత్తా చాటాడు. కరాటేలో అత్యంత కఠినమైన కటాస్, కుమిటే విన్యాసాలను అద్భుతంగా ప్రదర్శించి ప్రతిష్టాత్మక 'బ్లాక్ బెల్ట్' కైవసం చేసుకున్నాడు. ఒకినావా మార్షల్ ఆర్ట్స్ చీఫ్ ఎగ్జామినర్ కే. వసంత్ కుమార్ చేతుల మీదుగా యశ్వంత్ బ్లాక్ బెల్ట్‌తో పాటు ప్రశంసా పత్రాన్ని అందుకున్నాడు.

కరాటే గ్రేడింగ్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన యశ్వంత్‌ను ఒకినావా స్పోర్ట్స్ కరాటే అకాడమీ జిల్లా అధ్యక్షులు కొండ దేవయ్య, శ్రీ చైతన్య విద్యాసంస్థల ఏజీఎం ముద్రకోల రాజు, ప్రిన్సిపాల్ సుదీష్ కుమారి ప్రత్యేకంగా అభినందించారు. చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించి పాఠశాల కీర్తిని దశదిశలా చాటడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కరాటే శిక్షకులు కొమురవెల్లి భూమేష్, చింతకుంట తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



# కామారెడ్డి జిల్లాలో ముమ్మరంగా ఓవర్ లోడ్ వాహనాల తనిఖీలు









### మూడు వాహనాలు సీజ్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాలు, జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ చంద్రశేఖర్ గౌడ్ మరియు ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఉప రవాణా శాఖ కమిషనర్ దుర్గ ప్రమీల మార్గదర్శకాల ప్రకారం కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా ఓవర్‌లోడ్‌తో తిరుగుతున్న వాహనాలపై రవాణా శాఖ ముమ్మర తనిఖీలు చేపట్టింది. ఈ తనిఖీలలో భాగంగా కామారెడ్డి జిల్లా రవాణా శాఖ అధికారి టి.సంతోష్ కుమార్ మాట్లాడుతూ.. నిబంధనలను ఉల్లంఘించి పరిమితికి మించి లోడ్‌తో వెళ్తున్న మూడు భారీ వాహనాలను సీజ్ చేసినట్లు వెల్లడించారు. క్వారీ నిర్వాహకులు, భారీ వాహనాల యజమానులు ఎవరూ కూడా వాహనాలలో ఓవర్‌లోడ్ రవాణా చేయకూడదని ఆయన హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా ఈ తనిఖీలు నిరంతరాయంగా కొనసాగుతాయని స్పష్టం చేశారు. ఈ తనిఖీ కార్యక్రమాల్లో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శంకర్ నారాయణ, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రఫీ, కృష్ణ తేజ, రవాణా శాఖ కానిస్టేబుళ్లు మరియు హోంగార్డులు పాల్గొన్నారు.

## పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహణ






**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

సమాజంలో యోగా సంస్కృతి పెరిగితే నేరాల శాతం కూడా తగ్గుతుంది. యోగ సాధనతో శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుంది అని జిల్లా అదనపు ఎస్పీ నర్సింహారెడ్డి అన్నారు.

జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ ఆదేశాల మేరకు కామారెడ్డి జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ నర్సింహారెడ్డి పోలీసు అధికారులు, సిబ్బందితో కలిసి పాల్గొని యోగా సాధన చేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు ఎస్పీ మాట్లాడుతూ, యోగా భారతదేశం ప్రపంచానికి అందించిన గొప్ప జీవన విధానమని పేర్కొన్నారు. ప్రతిరోజూ యోగా సాధన చేయడం ద్వారా శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతత, ఏకాగ్రత పెంపొందుతాయని, ఒత్తిడి తగ్గి ఆరోగ్యకరమైన జీవనశైలి అలవడుతుందని తెలిపారు. ప్రస్తుత వేగవంతమైన జీవనశైలిలో ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో యోగా కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్న ఆయన, ముఖ్యంగా పోలీసు సిబ్బంది శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండేందుకు యోగా ఎంతో అవసరమని అన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరూ యోగాను అలవాటు చేసుకుంటే క్రమశిక్షణ, ఆత్మనిగ్రహం, మానసిక సమతుల్యత పెరిగి నేరాల శాతం కూడా తగ్గుతుందని అభిప్రాయపడ్డారు. ప్రతి ఒక్కరూ రోజుకు కనీసం 30 నిమిషాలు యోగా సాధనకు కేటాయించి ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ మధుసూదన్, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ రామన్, ఆర్ఐ నవీన్, ఆర్ఎస్ఐలు, డీపీఓ సిబ్బంది, ఏఆర్ సిబ్బంది పాల్గొన్నారు.

## క్రమశిక్షణ కమిటీ చైర్మన్ సూచన మేరకు ముగిసిన కామారెడ్డి కాంగ్రెస్ నేతల పంచాయితీ

### ఒక్కటై కలిసి పని చేస్తామన్న షబ్బీర్ అలీ, చంద్రశేఖర్ రెడ్డి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**



వివాదాలు వద్దు.. కలిసి పని చేయండి.. కామారెడ్డి నేతలకు క్రమశిక్షణ కమిటీ చైర్మన్ సూచన..కామారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీలో కొంతకా లంగా కొనసాగుతున్న అంతర్గత విభేదాలపై పార్టీ క్రమశిక్షణ కమిటీ ప్రత్యేక దృష్టి సారించింది.కామారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ లో కొంతకాలంగా కొనసాగుతున్న అంతర్గత విభేదాలపై పార్టీ క్రమశిక్షణ కమిటీ ప్రత్యేక దృష్టి సారించింది. ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, టీపీసీసీ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి మధ్య నెలకొన్న పరస్పర విభేదాలు, ఫిర్యాదులపై కమిటీ ఆదివారం మరోసారి విచారణ చేపట్టింది.ఇప్పటికే క్రమశిక్షణ కమిటీ ముందు హాజరై తమ వాదన వినిపించిన గడ్డం చంద్రశేఖర్ రెడ్డి, ఆయన సతీమణి, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ గడ్డం ఇందుప్రియతో పాటు, కమిటీ సూచన మేరకు ఆదివారం షబ్బీర్ అలీ కూడా హాజరయ్యారు. వివాదానికి కారణమైన ఆడియో కాల్ వ్యవహారంపై షబ్బీర్ అలీ ఇదివరకే కమిటీకి సుదీర్ఘ వివరణ ఇచ్చారు. ఆదివారం కమిటీ చైర్మన్ మల్లు రవి ఇరువర్గాలతో విడివిడిగా సమావేశమై వివరాలు తెలుసుకున్నారు. అనంతరం షబ్బీర్ అలీ, చంద్రశేఖర్ రెడ్డి దంపతులతో కలిసి చపార్టీకి నష్టం చేస్తాయని, వ్యక్తిగత విబేధాలను పక్కనపెట్టి పార్టీ బలోపేతం కోసం సమష్టిగా పనిచేయాలని మల్లు రవి ఇద్దరు నేతలకు గట్టిగా సూచించారు.

మరోసారి విచారణపోలీసు కేసులు, ఫిర్యాదులతో నేతల మధ్య దూరం పెరుగుతుందనే క్రమశిక్షణ కమిటీ చైర్మన్? సూచనలతో ఇరువురు నేతలు ఏకీభవించారు. వెంటనే ఒకరికొకరు స్వీట్లు పంచుకుని ఇకపై కలిసికట్టుగా పనిచేస్తామని కమిటీకి హామీ ఇచ్చారు. దీంతో కామారెడ్డి కాంగ్రెస్‌లో నెలకొన్న విభేదాలకు క్రమశిక్షణ కమిటీ తెరదించింది. అయితే ఆడియో కాల్‌లో పీసీసీ చీఫ్‌పై షబ్బీర్ అలీ మాట్లాడిన అంశంపై మాత్రం మరోసారి విచారణ చేపట్టనున్నట్టు సమాచారం. కాగా.. గత 15 రోజులుగా కామారెడ్డి నేతల మధ్య విబేధాలు రచ్చకెక్కాయి. ఇరువర్గాల పోటాపోటీ ఫిర్యాదులతో కాంగ్రెస్ పార్టీలో ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. ఈ క్రమంలో ఇరువర్గాల నాయకులు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఈ క్రమంలో చైర్మన్ సూచన మేరకు ఇద్దరు నేతలు ఏ మేరకు కలిసి పని చేస్తారనే అనుమానాలు సొంత పార్టీ క్యాడర్ లో వ్యక్తం అవుతున్నాయి.

# లిటిల్ ఫ్లవర్ అప్పర్ ప్రైమరీ స్కూల్లో యోగ డే

## చిన్నారులతో యోగ ఆసనాలు నిర్వహించిన పాఠశాల

**దేవరకొండ నీలగిరి వార్త**

యోగా మానసిక ప్రశాంతతను కలిగిస్తుందని లిటిల్ ఫ్లవర్ అప్పర్ ప్రైమరీ స్కూల్ కరస్పాండెంట్ చేరుపల్లి రాజేష్ అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని ఆదివారం పాఠశాలలో యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వందలాది మంది విద్యార్థులు యోగ ఆసనాలు చేసి యోగా విశిష్టతను చాటారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ చెరుపల్లి రాజేష్ మాట్లాడుతూ ఆదియోగి శివుడు సప్త ఋషులకి యోగాని పరిచయం చేసిన రోజు అదేవిధంగా జూన్ 21 వ తేదీనాడు సన్ లైట్ ఎక్కువగా ఉండి నైట్ తక్కువగా ఉంటుంది ఎక్కువ ఎనర్జీ ఉంటుంది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీలు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# నిరంజన్ ను ఆసుపత్రిలో పరామర్శించిన మాలక్ పేట సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఎస్ రాము చౌహాన్

**దేవరకొండ నీలగిరి వార్త**

ఎల్ఐసి ఏజెంట్ సపావట్ నిరంజన్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి హైదరాబాదులోని పైనేర్ ఆసుపత్రిలో ఐ సి యు చికిత్స పొందుతున్నారు. ఆదివారం నిరంజన్ ను మలక్పేట సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఎస్ రాము చౌహాన్ ఆసుపత్రికి వెళ్లి నిరంజన్ ను పరామర్శించి యాక్సిడెంట్ జరిగిన తీరు ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. నిరంజన్ ఆరోగ్యంగా త్వరగా కోలుకొని తిరిగి రావాలని ఆకాంక్షించారు.



# జె కే ఏ షొటో ఖాన్ స్పోర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల మైదానంలో. జె.కె.ఎ షోటోఖాన్ స్పోర్ట్ కరాటే అకాడమీ విద్యార్థులు. యోగా డే సందర్భంగా కోచ్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో 30 నిమిషాల పాటు ప్రత్యేక యోగా, ధ్యాన కార్యక్రమం నిర్వహించారు.""మాకు ఈరోజు ఒక్కరోజే కాదు మా మాస్టర్ శ్రీనివాస్ సార్ ప్రతిరోజూ కరాటే క్లాస్ అయిపోగానే 15 నిమిషాల పాటు యోగా క్లాస్ తీసుకుంటారు. అందుకే మేము రోజూ యోగా నేర్చుకుంటున్నాం.""శరీర దృఢత్వం కోసం కరాటే, మానసిక ఏకాగ్రత కోసం యోగా. ఈ రెండింటినీ మేళవించి చిన్నారులకు సమగ్ర శిక్షణ ఇస్తున్నారు కోచ్ శ్రీనివాస్. యోగా ఒక్కరోజు హడావిడి కాదని, నిత్యజీవితంలో భాగం కావాలనేది వీరి నినాదం. దీనికి ఈ చిన్నారులే నిదర్శనం.అని అన్నారు

"కరాటేతో పాటు యోగాను నిత్యం అభ్యసింపజేస్తున్న కోచ్ శ్రీనివాస్కు, చిన్నారులకు అభినందనలు. యోగా ఒకరోజు పండగ కాదు, ప్రతిరోజూ పాటించాల్సిన జీవనశైలి అని దేవరకొండ చిన్నారులు నిరూపించారు."



# గట్టుప్పల్ ప్రాచీన శివాలయంలో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు

**గట్టుప్పల్, నీలగిరి వార్తా ప్రతినిధి, జూన్ 21 :**

నల్గొండ జిల్లా గట్టుప్పల్ మండల కేంద్రంలోని ప్రాచీన శివాలయంలో నూతనంగా నిర్మించిన పార్వతీ దేవి, దత్తాత్రేయ స్వామి వారి ఆలయాల ప్రథమ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసి ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది.

ఉదయం నుంచి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించగా, వేద పండితులు వెంకటరమణ శర్మ, శ్రీకాంత్ శర్మ, ప్రభాకర్ శర్మల ఆధ్వర్యంలో కుంకుమార్చన, గణపతి పూజ, శివ పంచాక్షరి హోమం, ప్రత్యేక హోమాలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు. హోమాల అనంతరం మహామంగళహారతి నిర్వహించగా భక్తులు భక్తిపారవశ్యంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ, ఆలయ అభివృద్ధి కోసం భక్తులు, దాతలు అందిస్తున్న సహకారం అభినందనీయమని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఆలయంలో మరిన్ని ఆధ్యాత్మిక, ధార్మిక కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు సేవలు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు.అనంతరం ఆలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించి భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. గ్రామ పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో వచ్చిన భక్తులు కార్యక్రమంలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో శివాలయ అధ్యక్షుడు గంజి కృష్ణయ్య, కార్యవర్గ సభ్యులు అల్వాల్ రెడ్డి, వెంకటేశం, సత్తిరెడ్డి, శ్రీనివాస్, మల్లేశం, అయోధ్య, ప్రభాకరాచారి, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వార్షికోత్సవ వేడుకలు భక్తిపూర్వకంగా, ఘనంగా ముగిశాయి.



# నీట్-2026 పరీక్షల సందర్భంగా మట్వాడ పోలీసుల సమర్థవంతమైన బందోబస్తు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

చీజుజు–2026 ప్రవేశ పరీక్షల సందర్భంగా మట్వాడ పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. పోలీసు అధికారులు, సిబ్బంది విధి పట్ల అంకితభావంతో వ్యవహరిస్తూ పరీక్షా కేంద్రాల పరిసరాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా నిరంతరం అప్రమత్తంగా విధులు నిర్వహించారు.విద్యార్థులు ఎలాంటి భయం, ఆందోళన లేకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలకు హాజరయ్యేలా ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా చర్యలు, కేంద్రాల వద్ద క్రమశిక్షణను సమర్థవంతంగా నిర్వహించారు. పరీక్షలకు వచ్చిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తూ పోలీసు సిబ్బంది సేవాభావాన్ని చాటుకున్నారు.




# అంగరంగ వైభవంగా శ్రీ మెట్ల బావి ధనమైసమ్మ దేవాలయ తృతీయ వార్షికోత్సవ వేడుకలు.

## చైర్మన్, అధ్యక్షులు తోట బాబన్న ఆధ్వర్యంలో రెండు రోజులు వార్షికోత్సవ పూజా కార్యక్రమాలు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

నగరంలోని 34 వ డివిజన్ శివనగర్ శ్రీ శివ సాయి నగర్ కాలనీ లో గల శ్రీ మెట్ల బావి ధన మైసమ్మ దేవాలయంలో తృతీయ వార్షికోత్సవ వేడుకలు రెండు రోజులు ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా మొదటి రోజు సుప్రభాతం, యాగశాల ప్రవేశం, అఖండ దీపారాధన గణపతి పూజ, పుణ్యవచనం, క్షేత్రపాలక ఆరాధన,సరోత్ర భద్ర మండలి పూజ, సహస్ర కలశములతో అమ్మవారికి అభిషేకం , లక్ష్మీ గణపతి నవగ్రహ హోమం, తీర్థప్రసాదాలు అందజేశారు. రెండో రోజు చండీ హోమం, సామూహిక కుంకుమార్చన, అన్న ప్రసాద వితరణ, అమ్మవారి ఉత్సవ విగ్రహానికి అభిషేకం, ఉంజల్ సేవ, డోల ఉత్సవం, కేరళ బ్యాండ్ మేళం తో మహిళ భక్తుల కోలాటం,శివనగర్ పురవీధుల్లో అమ్మవారి ఊరేగింపు శోభాయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నగరంలోని పలు ప్రాంతాల నుండి వేల సంఖ్యలో భక్తులు హాజరై అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమాలు ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులు నన్నపనేని నరేందర్, గంట గంట రవికుమార్, కరాటే ప్రభాకర్, అధ్యక్షులు తోట బాబన్న, ప్రధాన కార్యదర్శి గుండా నాగరాజు, ఉపాధ్యక్షులు యాద రవి, గజ్జెల లింగమూర్తి, గుమ్మడవెల్లి మధు, కార్యదర్శి దుదాటి మోహన్, సహకార దర్శి మెశీగాని నరేష్, కోశాధికారి పూల శ్రీనివాస్, బిల్లా కళ్యాణ్, తదితరుల పర్యవేక్షణలో వైభవంగా పూజలు నిర్వహించారు.





అంగరంగ వైభవంగా శ్రీ మెట్ల బావి ధనమైసమ్మ దేవాలయ తృతీయ వార్షికోత్సవ వేడుకలు.

చైర్మన్, అధ్యక్షులు తోట బాబన్న ఆధ్వర్యంలో రెండు రోజులు వార్షికోత్సవ పూజా కార్యక్రమాలు.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

నగరంలోని 34 వ డివిజన్ శివనగర్ శ్రీ శివ సాయి నగర్ కాలనీ లో గల శ్రీ మెట్ల బావి ధన మైసమ్మ దేవాలయంలో తృతీయ వార్షికోత్సవ వేడుకలు రెండు రోజులు ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా మొదటి రోజు సుప్రభాతం, యాగశాల ప్రవేశం, అఖండ దీపారాధన గణపతి పూజ, పుణ్యవచనం, క్షేత్రపాలక ఆరాధన,సరోత్ర భద్ర మండలి పూజ, సహస్ర కలశములతో అమ్మవారికి అభిషేకం , లక్ష్మీ గణపతి నవగ్రహ హోమం, తీర్థప్రసాదాలు అందజేశారు. రెండో రోజు చండీ హోమం, సామూహిక కుంకుమార్చన, అన్న ప్రసాద వితరణ, అమ్మవారి ఉత్సవ విగ్రహానికి అభిషేకం, ఉంజల్ సేవ, డోల ఉత్సవం, కేరళ బ్యాండ్ మేళం తో మహిళ భక్తుల కోలాటం,శివనగర్ పురవీధుల్లో అమ్మవారి ఊరేగింపు శోభాయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నగరంలోని పలు ప్రాంతాల నుండి వేల సంఖ్యలో భక్తులు హాజరై అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమాలు ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులు నన్నపనేని నరేందర్, గంట గంట రవికుమార్, కరాటే ప్రభాకర్, అధ్యక్షులు తోట బాబన్న, ప్రధాన కార్యదర్శి గుండా నాగరాజు, ఉపాధ్యక్షులు యాద రవి, గజ్జెల లింగమూర్తి, గుమ్మడవెల్లి మధు, కార్యదర్శి దుదాటి మోహన్, సహకార దర్శి మెశీగాని నరేష్, కోశాధికారి పూల శ్రీనివాస్, బిల్లా కళ్యాణ్, తదితరుల పర్యవేక్షణలో వైభవంగా పూజలు నిర్వహించారు.





# దేవరకొండలో ఆచార్య జయశంకర్ వర్ధంతి వేడుకలు

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణ స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో స్థానిక సంఘ భవన్ లో తెలంగాణ వాదాని ప్రపంచనికి చాటిన మహోజ్ఞాని, తెలంగాణ సిద్ధాంతకర్త ఉద్యమ స్ఫూర్తిప్రదాత ఆచార్య జయశంకర్ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయునికి దేవరకొండ స్వర్ణకారులు ఘన నివాళులు అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమలో అధ్యక్షులు సిరిగద్దె విఠలా చారి,కోశాధికారి కృష్ణా చారి కూరెళ్ల, సలహాదారులు చేపూరి జగన్ చారి, మహేశ్వరం వేణుగోపాల్ చారి,చోళ్ళేటి భాస్కరా చారి, తాండజు నర్సింహా చారి,మహేశ్వరం బ్రాహ్మచారి పెరికేటి శ్రీనివాస్ చారి, కొండోజు శంకరా చారి, భార్గవ్ చారి, వేణు , నజీర్ తదితరులు పాల్గొన్నారు.



## ఉషోదయ కాలనీలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు

### ప్రతి నెలా రెండు సార్లు ప్రత్యేక యోగా శిక్షణకు శ్రీకారం చుట్టిన ప్రెసిడెంట్ డేగల సతీష్ బాబు

**నీలగిరి వార్త కుత్బుల్లాపూర్ ప్రతినిధి టి రమేష్ :**

ఉషోదయ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం, ఫాదర్స్ డే మరియు ప్రపంచ సంగీత దినోత్సవాన్ని పురస్కరించుకుని, గానగంధర్వుడు ఎస్.పి. బాలసుబ్రహ్మణ్యం కి నివాళులర్పిస్తూ వేడుకలను కాలనీవాసుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు.కాలనీ పార్కులో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ప్రముఖ యోగా ట్రైనర్లు శ్రీ వెంకటేష్ శ్రీ బసవరాజు కాలనీవాసులకు యోగా ప్రాముఖ్యత, ఆరోగ్య ప్రయోజనాలపై అవగాహన కల్పిస్తూ విలువైన సూచనలు, చిట్కాలను అందించారు.దాదాపు రెండు గంటల పాటు సాగిన ఈ కార్యక్రమంలో 200 నుంచి 300 మంది కాలనీవాసులు ఉత్సాహంగా పాల్గొని యోగా సాధన చేశారు. వారి భాగస్వామ్యంతో కార్యక్రమం విజయవంతమైంది.కాలనీవాసుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని, యోగా కార్యక్రమాలను నిరంతరం కొనసాగించాలనే లక్ష్యంతో ప్రతి నెలా రెండు సార్లు ప్రత్యేక యోగా శిక్షణ కార్యక్రమాలను నిర్వహించాలని ఉషోదయ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ డేగల సతీష్ బాబు గారు మరియు కమిటీ సభ్యులు నిర్ణయించారు.ఈ అవకాశాన్ని కాలనీలోని మహిళలు, యువత, వృద్ధులు సద్వినియోగం చేసుకుని క్రమం తప్పకుండా యోగా సాధన చేస్తూ ఆరోగ్యవంతమైన జీవనశైలిని అలవర్చుకోవాలని శ్రీ సతీష్ బాబు విజ్ఞప్తి చేశారు.





## షాద్‌నగర్‌లో ఘనంగా జరిగిన ఉప్పల శ్రీనివాస్ కుమార్తె నిశ్చితార్థ వేడుక

**నీలగిరి వార్త ప్రతినిధి షాద్ నగర్**

షాద్‌నగర్: స్థానిక ఆర్యవైశ్య ప్రముఖులు ఉప్పల శ్రీనివాస్ కుమార్తె నిశ్చితార్థ వేడుక షాద్‌నగర్‌లో అత్యంత వైభవంగా, ఆత్మీయ వాతావరణంలో జరిగింది. ఈ శుభకార్యానికి తెలంగాణ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షులు అమరావది లక్ష్మీనారాయణ గుప్తా ముఖ్య అతిథిగా హాజరై, కాబోయే వధూవరులను ఆశీర్వదించారు.?ఈ సందర్భంగా అమరావది లక్ష్మీనారాయణ గుప్తా మాట్లాడుతూ, ఆర్యవైశ్య కుటుంబాల మధ్య ఉన్న ఐక్యత, ఆత్మీయత ఇలాంటి వేడుకల ద్వారా మరింత బలోపేతం అవుతాయని పేర్కొన్నారు. నూతన దంపతులు నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో, అన్యోన్యంగా జీవించాలని ఆకాంక్షించారు.

?ఈ వేడుకలో జిల్లా స్థాయి నాయకులు, షాద్‌నగర్ ఆర్యవైశ్య మిత్ర బృందం సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని, వధూవరులకు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు, సన్నిహితులు, బంధుమిత్రులు హాజరై



## నవాబుపేట్ మండల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ప్రొఫెసర్ ఆచార్య కొత్తపల్లి జయశంకర్ వర్ధంతి వేడుకలు

### ఘనంగా జరుపుకున్న నవాబు పేట్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబు పెట్ మండలం**

నవాబుపేట్ మండల పరిధిలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నవాబుపేట్ మండల టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అంతముల్ల దయాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా ప్రొఫెసర్ ఆచార్య కొత్తపల్లి జయశంకర్ వర్ధంతి వేడుకలు జరుపుకున్నారు. వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ ఆచార్య కొత్తపల్లి జయశంకర్ వర్ధంతి ప్రతి సంవత్సరం జూన్ 21న నిర్వహించబడుతుంది ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర అవశ్యకతను వివక్షతను తన రచనలు ఉపన్యాసాల ద్వారా ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప మేధావి జయశంకర్ సార్ ఆయన తెలంగాణ ప్రజల గుండెల్లో సార్గా సుస్థిర స్థానం సంపాదించుకున్నారని తెలియజేశారు నవాబుపేట్ మండల జనరల్ సెక్రెటరీ మహేశ్వర్ రెడ్డి గౌరవ సలహాదారులు భరత్ రెడ్డి మాట్లాడుతూ

ఆచార్య జయశంకర్ సార్ ఆగస్టు 6 1934 వరంగల్ జిల్లా ఆత్మకూరు మండలం అక్కంపేట లో జన్మించారని విద్యాభాషం బనారస్ హిందూ యూనివర్సిటీ ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి ఉన్నత విద్యను పిహెచ్డిని పూర్తి చేశారని తెలియజేశారు ఉద్యమ ప్రస్థానం 1952 నాటి ముల్కీ ఉద్యమం నుండి మొదలుకొని 1969 ప్రత్యేక తెలంగాణ ఉద్యమం వరకు ప్రతి దశలో ఆయన క్రియాశీలకంగా పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన జీవిత ఆశయంగా మార్చుకున్నారని కొనియాడారు. ప్రొఫెసర్ జయశంకర్ సార్ సుదీర్ఘకాలం క్యాన్సర్ వ్యాధితో పోరాడి ఆయన 2011 జూన్ 21 తుది శ్వాస విచారని తెలిపారు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతిని ఘనంగా జరుపుకుంటున్నారు రాజకీయ నాయకులు ఉద్యమకారులు ఆయన విగ్రహాలకు పూలమాలలు వేసి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆయన చేసిన కృషిని స్మరించుకుంటారని ఆచార్య జయశంకర్ సార్ జీవిత విశేషాలు ఆయన పోరాటాలు తెలిపే ప్రత్యేక కథనం అని తెలియజేశారు కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు భారీగా పాల్గొన్నారు.

## పనసపండ్ల మాటున రూ. 1.93 కోట్ల అక్రమ గంజాయి రవాణా భగ్నం





### పక్కా ప్లాన్‌తో అంతర్రాష్ట్ర ముఠా గుట్టురట్టు చేసిన కామారెడ్డి పోలీసులు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ సమాజ రక్షణే ధ్యేయంగా, ప్రజలు ముఖ్యంగా యువత భవిష్యత్తే శ్వాసగా కామారెడ్డి పోలీసులు అహర్నిశలు శ్రమిస్తున్నారు. జిల్లాలో మాదకద్రవ్యాల నిర్మూలనకు ఎస్పీ యం. రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు 'ఆపరేషన్ కవచ్' పేరుతో జిల్లా వ్యాప్తంగా వాహనాల తనిఖీలు, నాకాబందీలు, ప్రత్యేక నిఘా చర్యలు నిరంతరం కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో స్మగ్లర్లు ఎంత తెలివిగా ప్లాన్ మార్చి అక్రమ రవాణాకు పాల్పడినప్పటికీ.. పోలీసుల చాకచక్యం, కర్తవ్య దీక్ష ముందు వారి ఆటలు సాగవు అని ఈ సంఘటన నిదర్శనం. పోలీసుల పక్కా వ్యూహంతో సుమారు రెండు కోట్ల రూపాయాల విలువైన భారీ గంజాయి స్వాధీనమవ్వడమే కాకుండా, ముగ్గురు అంతర్రాష్ట్ర నిందితులు అరెస్ట్.కేసు వివరాల్లోకి వెళ్తే, తేది.20-06-2026 న ఒడిశా రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల నుండి మహారాష్ట్ర రాష్ట్రంలోని నాసిక్ ప్రాంతానికి భారీ మొత్తంలో గంజాయిని అక్రమంగా రవాణా చేస్తున్నట్లు దేవున్‌పల్లి పోలీసులకు నమ్మదగిన సమాచారం అందింది. సమాచారం అందుకున్న వెంటనే జిల్లా ఎస్పీ శ్రీ యం. రాజేష్ చంద్ర దిశానిర్దేశంలో, పక్కా ప్లాన్‌తో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. కామారెడ్డి డియస్పి మధుసూధన్ పర్యవేక్షణలో కామారెడ్డి రూరల్ సిఐ శ్రీధర్, దేవనపల్లి యస్ ఐ రంజిత్, బీబీపేట్ ఎస్ఐ కె. విజయ్, పిట్లం ఎస్ఐ బి. అంజనేయులు, మాచారెడ్డి ఎస్ఐ అనిల్, సదాశివనగర్ ఎస్ఐ పుష్పరాజ్ మరియు సిబ్బందితో కూడిన ఐదు ప్రత్యేక బృందాలు అప్రమత్తమై జిల్లా రహదారులను వాహనాల తనిఖీతో ప్రతీ వాహనంను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఇలా ఉండగా జాతీయ రహదారి-44 పై క్యాసంపల్లి గ్రామ శివారులోని రాయల్ ధాబా సమీపంలో చేస్తున్న తనిఖీలలో సాయంత్రం 6 గం.ల సమయములో అశోక్ లేలాండ్ బడా దోస్త్ వాహనం అనుమానస్పదముగా కనిపించింది. వెంటనే అప్రమత్తమై విచారించగ వాహనంలో ఉన్నవారి మాటలకు చేస్తున్న పనసపండ్ల వ్యాపారానికి, వాహనంలో ఎలాంటి అమరిక లేకుండా చిందరవందరగా పడవేసి ఉన్న పనస పండ్ల వరుస క్రమానికి పొంతన లేకపోవడముతో వాహనంను క్షుణ్ణంగా తనిఖీ చేయగా ఈ భారీ గంజాయి అక్రమ రవాణా బయటపడింది. ఒడిశా రాష్ట్రం నుండి మహారాష్ట్రలోని నాసిక్ కి వాహనం పైభాగంలో పనసపండ్లు ఉంచి ఎవరికి అనుమానం రాకుండా వాటి కింద సంచుల్లో భారీ మొత్తంలో నిషేధిత గంజాయిని అక్రమంగా తరలిస్తున్నట్లు గుర్తించారు. వాహనంలో ఉన్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని



విచారించగా వారు ఒడిశా రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల నుండి గంజాయిని సేకరించి మహారాష్ట్ర రాష్ట్రంలోని నాసిక్ ప్రాంతానికి అక్రమంగా తరలిస్తున్నట్లు అంగీకరించారు. అధిక లాభాలు పొందాలనే ఉద్దేశంతో గంజాయి అక్రమ రవాణాకు పాల్పడినట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైంది. పోలీసులు వాహనాన్ని తనిఖీ చేయగా మొత్తం 387.128 కిలోల గంజాయి లభ్యమైంది. స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ సుమారు రూ.1,93,56,400/-గా ఉంటుంది. అరెస్టు చేసిన నిందితులు:షేక్ కరిముల్లా, గైని సుభాష్, షేక్ రహీమ్.స్వాధీనం చేసుకున్న వివరాలు 1. 387.128 కిలోల గంజాయి 2. అశోక్ లేలాండ్ బడా దోస్త్ వాహనం 3. రెండు ఫోన్లు 4. నగదు రూ.500/-, 5. పనసపండ్లుఈ కేసులో పరారీలో ఉన్న నిందితుల కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు కొనసాగుతోంది. గంజాయి సరఫరా గొలుసు, ఆర్థిక లావాదేవీలు మరియు ఈ అక్రమ రవాణా ముఠాలో పాల్గొన్న ఇతర వ్యక్తుల పాత్రపై పూర్తి స్థాయిలో దర్యాప్తు కొనసాగుతుంది అని జిల్లా ఎస్పి తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ యం . రాజేష్ చంద్ర, ఐపీఎస్ మాట్లాడుతూ..., "మాదకద్రవ్యాల అక్రమ రవాణా, వినయోగం యువత బంగారు భవిష్యత్తును నాశనం చేస్తుంది. జిల్లాలో డ్రగ్స్ మాఫియాను పూర్తిగా అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు కొనసాగిస్తున్నాం. మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలు లేదా నిల్వలకు పాల్పడే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటాం" అని హెచ్చరించారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలు లేదా నిల్వల గురించి సమాచారం తెలిసిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా పోలీస్ అధికారులకు లేదా డయల్ 100 కు సమాచారం అందించగలరు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయి అని జిల్లా ఎస్పీ తెలిపారు.

ఈ గంజాయి అక్రమ రవాణా ముఠాను పట్టుకొనడములో చాకచక్యముగా వ్యవహరించిన కామారెడ్డి డియస్పి మధుసూధన్, కామారెడ్డి రూరల్ సిఐ శ్రీధర్, సిసిఎస్ ఇన్స్పెక్టర్ రామన్ దేవనపల్లి యస్ ఐ రంజిత్, బీబీపేట్ ఎస్ఐ కె. విజయ్, పిట్లం ఎస్ఐ బి. అంజనేయులు, మాచారెడ్డి ఎస్ఐ అనిల్, సదాశివనగర్ ఎస్ఐ పుష్పరాజ్ మరియు సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినంధించారు.

## పిల్లలతో కలిసి యోగ చేసిన రాష్ట్ర కార్యదర్శి మట్టం శ్రావణి రెడ్డి.

### ప్రతి మనిషి జీవితంలో యోగ భాగం కావాలని పిలుపు.

**నీలగిరి వార్త జూన్21 గూడూరు ప్రతినిధి**

గూడూరు మున్సిపల్ పరిధిలోని చెన్నూరు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యదర్శి మరియు కందుకూరు నియోజక వర్గ పరిశీలకురాలు మట్టం శ్రావణి రెడ్డి విచ్చేశారు, ఆమె స్వయంగా విద్యార్థినిలతో కలసి ఉత్సాహంగా యోగాసనాలు వేసి పిల్లలందరిలో జోష్ నింపారు, ఈ సందర్భంగా శ్రావణిరెడ్డి మాట్లాడుతూ... ప్రధానమంత్రి ముఖ్యమ ంత్రి కూడా అధిక పని ఒత్తిడి ఉన్నప్పటికీ ప్రతిరోజు యోగాకు సమయం కేటాయిం చడం యోగ ప్రాముఖ్యతను తెలియజే స్తుందని అన్నారు, ప్రతి ఒక్కరూ నిత్యం యోగాను జీవనశైలిగా మార్చుకొని శారీరక,మానసిక ఆరోగ్యాన్ని పెంపొం దించుకోవాని ఆమె పిలుపునిచ్చారు, యోగ, ధ్యానం ద్వారా శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతత పెరిగి వారి వారి విధులను సమర్ధవంతంగా నిర్వహించడానికి సహా యపడుతుందని శ్రావణిరెడ్డి తెలియజే



శారు, ఈ కార్యక్రమంలో హైస్కూల్ ప్రధానోపాధ్యాయిని మములాజాన్, ఉపా ధ్యాయనిలు, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

## ఫిల్టర్ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించిన కొలన్ హన్మంత్ రెడ్డి

**నీలగిరి వార్త కుత్బుల్లాపూర్ ప్రతినిధి టి రమేష్ :**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బాచుపల్లి డబుల్ బెడ్‌రూమ్ కాలనీలో పేద ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందుబాటులో ఉండే లక్ష్యంతో బాల బ్రహ్మాచారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఐదు రూపాయల కాయిన్‌తో 20 లీటర్ల ఫిల్టర్ వాటర్ ప్లాంట్‌ను కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పేద ప్రజలకు తక్కువ ఖర్చుతో స్వచ్ఛమైన తాగునీరు అందించడం ఎంతో అభినందనీయమైన కార్యక్రమమని తెలిపారు. ముఖ్యంగా డబుల్ బెడ్‌రూమ్ నివాసులకు ఆరోగ్య పరిరక్షణలో భాగంగా ఇలాంటి ప్రజోపయోగ కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలను చేపట్టిన బాల బ్రహ్మాచారి గారిని అభినందిస్తూ, భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డబుల్ బెడ్‌రూమ్ కాలనీ నివాసులు బాల బ్రహ్మాచారి, సత్యనారాయణ, నందకుమార్, దుర్గాప్రసాద్, నరేష్, అశోక్ రావు, నరసింహ, మల్లేష్, రాజు, బాలకృష్ణ, సంతోష్, బద్రీనాథ్, రాము, శంకర్, సత్యవతి, నాగమణి, రజిత, రాములమ్మ, మంజుల, రోషమ్మ, దీపిక, సంజన తదితరులు పాల్గొన్నారు. అలాగే పెద్ద ఎత్తున మహిళలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. స్థానిక ప్రజలకు నాణ్యమైన తాగునీరు అందుబాటులోకి రావడం పట్ల కాలనీ నివాసులు సంతోషం వ్యక్తం చేశారు.



## ఈనెల 25న చేవెళ్ల నిర్వహించే భారీ బహిరంగ సభకు ప్రజలు భారీగా తరలి రావాలి





కాంగ్రెస్ ప్రభుత్వం దొంగ హామీలను నమ్మి మోసపోయిన ప్రజలు

రైతులకు యూరియా డి ఏ పి అధిక ధరలు పెట్టి ఇబ్బందుల గురిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

రైతులకు అన్ని విధాలుగా ఆదుకుంటామని నడ్డి విరిచిన సీఎం రేవంత్ రెడ్డి

నవాబుపేట మండల కేంద్రంలోనీ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి సందర్భంగా నివాళులు.

నవాబుపేట్ మండల బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు అంతమొల్ల దయాకర్ రెడ్డి

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబు పేట్ మండలం**

నవాబుపేట మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ సిద్ధాంతకర్త, ప్రొఫెసర్ ప్రొఫెసర్ కె. జయశంకర్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు సరిపడా ఎరువులు అందించడంలో విఫలమైందని, రైతుబంధు నిధుల పంపిణీలో కూడా నిర్లక్ష్యం వహిస్తూ రైతులను ఇబ్బందులకు గురిచేస్తోందని ఆరోపించారు. అలాగే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యాయని విమర్శించారు. ఈ నెల 25న చేవెళ్లలో నిర్వహించనున్న కార్యక్రమానికి కేటీఆర్ హాజరవుతారని, రైతుల సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీసే కార్యక్రమాన్ని చేపడతామని తెలిపారు. అనంతరం మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో రహదారులు అధ్వాన్నంగా మారి ప్రజలు, రైతులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య సొంత మండలంలోనే అభివృద్ధి పనులు ఆశించిన స్థాయిలో జరగకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. ఇప్పటికైనా మండలంలోని దెబ్బతిన్న రహదారులను వెంటనే మరమ్మతులు చేసి ప్రజల ఇబ్బందులను తొలగించాలని డిమాండ్ చేశారు4ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో. గౌరవాధ్యక్షులు భరత్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ మహేశ్వర్ రెడ్డి, పురుషోత్తం చారి వర్కింగ్ ప్రెసిడెంట్, శాంత్ కుమార్ వర్కింగ్ ప్రెసిడెంట్, సలహాదారులు మహమ్మద్ గౌస్,, మహిళా అధ్యక్షురాలు చంద్రకళ, పులుమామిడి వెంకట్ రెడ్డి సీనియర్ నాయకులు, ముఖ్య నాయకులు ముకుంద రెడ్డి, దుబ్బ గోపాల్ సీనియర్ నాయకులు, కుమ్మరిగూడ గ్రామ అధ్యక్షులు వెంకట్, కెసిఆర్ సేవాదాల అధ్యక్షులు మాణిక్ రెడ్డి, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సంతోష్, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## మౌళిక వసతుల కల్పనే ధ్యేయంగా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నాం

బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్

**నీలగిరి వార్త కుత్బుల్లాపూర్ ప్రతినిధి టి రమేష్ :**

125 – గాజుల రామారం డివిజన్ వీనస్ రాక్ హైట్స్ కాలనీలో దాదాపు 1.30 కోట్ల రూపాయలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా, మౌళిక వసతుల కల్పన ద్వారానే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమని, గడిచిన 12 ఏళ్ల కాలంలో కోట్లాది రూపాయల నిధులతో అభివృద్ధి పరిచామని, రానున్న రోజుల్లో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వీనస్ రాక్ హైట్స్ సంక్షేమ సంఘం అధ్యక్షులు వి.సీ. వేమారెడ్డి, వైస్ ప్రెసిడెంట్ రాజేష్, ప్రధాన కార్యదర్శి మురళీధర్ రెడ్డి, సలహాదారులు శివ రామ ప్రసాద్, శంకర్ రెడ్డి, మధు, సంయుక్త కార్యదర్శి బాల నాగ దుర్గా, కోశాధికారి అరవింద్, సభ్యులు, పాక్స్ డైరెక్టర్ పరుశ శ్రీనివాస్ యాదవ్, సీనియర్ నాయకులు నవాబ్ భాయ్, మూసా ఖాన్, తారా సింగ్, సాయిబాబా, మసూద్, చిన్నా చౌదరి, మహేష్, నవీన్ దండుగుల, షేక్ జునైద్, ప్రసాద్, ఆసిఫ్, తదితరులు పాల్గొన్నారు.






## ఇందిరమ్మ రాజ్యంలోనే పేదింటి కల నెరవేరుతుంది

పేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడు ఉంటుంది

ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు ఉండడమే కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యం

నారే గూడెం గ్రామంలో ఇందిరమ్మ నూతన గృహప్రవేశం చేసిన

చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జ్ పామెన భీమ్ భరత్

ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు ఉండడమే కాంగ్రెస్ కాంగ్రెస్ ప్రభుత్వం తోనే కలను నెరవేరుతుంది

నారే గూడెం గ్రామ సర్పంచ్. దీపిక దశరథ్

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ మండలం**

నవాబ్ పెట్ మండలం నారే గూడెం గ్రామాలలో బేకరీ అమృత రత్నం నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటిని ఈరోజు ఘనంగా ప్రారంభించిన చేవెళ్ల నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పామేన భీమ్ భరత్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆనాడైనా ఏనాడైనా పేదల పక్షాన ఉంటుందని పేదల సంక్షేమం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని గత ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి నియోజకవర్గానికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని మేనిఫెస్టో లో ఇచ్చిన మాట ప్రకారం ఇళ్లను మంజూరు చేస్తూ పేదల పక్షాన దేవునిలా నిలబడి పేదల కోసం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని అన్నారు..

ఈ కార్యక్రమంలో. ఎల్లకొండ గ్రామ సర్పంచ్ కొండలు యాదవ్, నారెగూడెం గ్రామ సర్పంచ్. దీపికా దశరథ్, భానూరి. ఉపేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుడిసె రాములు, గ్రామ ఉపసర్పంచ్ చాకలి శ్రీనివాస్, ఎలిమెల మహేందర్ రెడ్డి, యావపూర్ లక్ష్మణ్, అశోక్,, తిరుపతి రెడ్డి, యాదగిరి, బాల్రాజ్, కృష్ణారెడ్డి, శేఖర్ రెడ్డి,గ్రామ వార్డు మెంబర్లు,సీనియర్ నాయకులు , స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు గ్రామ యువకులు గ్రామ పెద్దలు,కార్యకర్తలు,ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎస్ ఐ ఆర్ పై జరిగిన సమావేశంలో పాల్గొన్న మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్




**నీలగిరి వార్త కుత్బుల్లాపూర్ ప్రతినిధి టి రమేష్ :**

గాంధీభవన్ లో సంఘటన్ సృజన్ అభియాన్ మరియు ఎస్ ఐ ఆర్ పై జరిగిన సమావేశంలో పాల్గొన్న కరీంనగర్ పార్లమెంట్ కోఆర్డినేటర్ కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ పాల్గొన్నారు. గాంధీ భవన్ లో పిసిసి అధ్యక్షులు మహేష్ గౌడ్ మరియు తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ ఆధ్వర్యంలో సర్ మరియు బిఎల్ఏ ల శిక్షణ పై పార్లమెంట్ కోఆర్డినేటర్స్ సమావేశాన్ని నిర్వహించారు, ఈ సమావేశంలో కరీంనగర్ పార్లమెంట్ కోఆర్డినేటర్ కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పిసిసి అధ్యక్షులు మహేష్ గౌడ్ మరియు మీనాక్షి నటరాజన్ మాట్లాడుతూ సర్ కార్యక్రమం, ఓటు మ్యాపింగ్ మరియు బిఎల్ఏ ల పాత్ర గురించి క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీ బూత్ లెవెల్ ఏజెంట్లు తీసుకోవలసిన అంశాలు మరియు అనుసరించాల్సిన విధానంపై పార్లమెంట్ కోఆర్డినేటర్స్ కి దిశ నిర్దేశం చేశారు, సర్ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బూతు లెవల్ ఏజెంట్లు అలసత్వం వహించకుండా ప్రతి ఇంటి తలుపు తడుతూ నకిలీ ఓట్లను తొలగింపు తో పాటు 18 సంవత్సరాలు నిండిన నూతన యువతి యువకులకు ఓటు హక్కును నమోదు చేసే విధంగా బిఎల్ఏలు కృషి చేసే విధంగా చూడాలని కోఆర్డినేటర్స్ కి తెలియజేశారు. .అనంతరం మాజీ శాసనసభ్యులు కరీంనగర్ పార్లమెంట్ కోఆర్డినేటర్ కూన శ్రీశైలం గౌడ్ కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో సర్ మరియు బిఎల్ఏ ల శిక్షణ గురించి పూర్తి వివరాలను ఎఐసిసి ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ గారికి మరియు మహేష్ గౌడ్ కి పార్లమెంట్ పరిధిలో క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన అన్ని విషయాలతో పాటు కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన అన్ని మండల కమిటీలు, డివిజన్ కమిటీ, మున్సిపల్ వార్డు కమిటీలు గ్రామ కమిటీల,నియామకాల గురించి వివరంగా తెలియజేయడం జరిగింది...ఈ కార్యక్రమంలో ఎఐసిసి సెక్రెటరీ సచిన్ సావంత్ మరియ పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ రెడ్డి , సురేష్ షెట్కర్, రఘురామిరెడ్డ, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.



# అందరం యోగ చేద్దాం.









### ఆరోగ్యంగా జీవిద్దాం. ....

### - మానసిక ప్రశాంతతకు యోగా దోహదం

### - అంతర్జాతీయ యోగ దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

**తాండూరు, జూన్ 21 :**

అందరం యోగ చేద్దాం. ...ఆరోగ్యంగా జీవిద్దాం.....మానసిక ప్రశాంతతకు యోగా దోహదం పడుతుందని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అన్నారు. ఆదివారం
అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని పతంజలి యోగ సమితి తాండూరు శాఖ ఆధ్వర్యంలో విలియం మూన్ గ్రౌండ్‌లో నిర్వహించిన సామూహిక యోగా అభ్యాస కార్యక్రమంలో తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పతంజలి యోగ సమితి సభ్యులకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం సమీపంలో త్వరలో స్థలం కేటాయించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. యోగా అనేది కేవలం ఒక రోజు నిర్వహించే కార్యక్రమం కాదని, ప్రతి నిత్యం యోగ చేయాలని సూచించారు. యోగ సాధన ద్వారా శారీరక ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు మానసిక ప్రశాంతత, క్రమశిక్షణ, ఏకాగ్రత పెరుగుతుందన్నారు. యువత యోగాను అలవాటు చేసుకుని ఆరోగ్యవంతమైన జీవనశైలిని అవలంబించాలని పిలుపునిచ్చారు. తాండూరును ఆరోగ్యవంతమైన, విద్యావంతమైన, అభివృద్ధి చెందిన, మాదకద్రవ్య రహిత నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. సిరి సంపదలు ఎన్ని ఉన్నా ఆరోగ్యంగా లేకపోతే జీవితం వృధా అన్నారు. ఆరోగ్యం తోపాటు సంపద ఉండాలని సూచించారు. ప్రతి ఒక్కరు యోగ చేసి ఆరోగ్య వాంతులుగా జీవించాలని కోరారు. అనంతరం పతంజలి యోగ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన మెగా శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. యోగ సభ్యులు సుమారుగా 30మంది రక్త ధానం చేశారు. ఈ కార్యక్రమంలో తాండూరు మున్సిపల్ ఛైర్పర్సన్ నీరజ బాల్ రెడ్డి, డిఎస్పీ నర్సింగ్ యాదయ్య, పతంజలి యోగ సమితి గౌరవ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, అధ్యక్షులు ప్రవీణ్ కుమార్,ప్రధాన కార్యదర్శి లక్ష్మన్, సలహాదారులు శ్రీనివాస్, కోశాధికారి రమేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ పట్లోళ్ల నర్సిములు, మాజీ చైర్మన్ బాల్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రాకేష్ రెడ్డి, డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ జయప్రసాద్, వివిధ పార్టీల నాయకులు కరణం పురుషోత్తం రావు, బంటు వేణు, శ్రీకాంత్ రెడ్డి, నాగారం మల్లేశం, ఆర్య సమాజ్ ప్రతినిధులు, సోషల్ వెల్ఫేర్, బీసీ గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు , వివిధ సంఘాల ప్రతినిధులు, పతంజలి యోగ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆస్పత్రి పేదోడి దేవాలయం

### - ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

**తాండూరు, జూన్ 21 :**

ప్రభుత్వ ఆస్పత్రి పేదోడికి దేవాలయం లాంటిదని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అన్నారు. ఆదివారం తాండూరు పట్టణంలోని మాతశిశు ఆస్పత్రిని, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అమ్మా ఆస్పత్రి ఎలా ఉంది? ట్రీట్మెంట్ బాగా అవుతోందా? భోజనం పెడుతున్నారా? ఏదైనా ఇబ్బంది ఉంటే నాకు చెప్పండని రోగులతో ఆత్మీయంగా ఎమ్మెల్యే పలకరించారు. ఉద్యోగుల హాజరు పట్టికను పరిశీలించి, రోగులతో మాట్లాడి వైద్యసేవలు ఎలా అందుతున్నాయని ఆరాతీశారు. ఏమైనా సమస్యలున్నాయా అని ఉద్యోగులను, నర్సులను, డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు.ఆస్పత్రిలో మందుల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.రోగులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. డాక్టర్లు, సిబ్బంది పూర్తి స్థాయిలో అందుబాటులో ఉండాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సూపరిండెంట్ వినయ్ కుమార్, మున్సిపల్ చైర్ పర్సన్ నీరజ బాల్ రెడ్డి, ఏఎంసి చైర్మన్ పట్లోళ్ళ నర్సింలు, వైస్ ఛైర్మన్ అబ్దుల్ రజాక్, డాక్టర్లు అనిల్, ఆనంద్, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.





# ఎస్‌డిపిఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆవిష్కరణ.





### రాజకీయ మార్పు, ప్రజాస్వామ్య పరిరక్షణకు నాయకుల పిలుపు..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త..**

సోషల్ డెమోక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా (ఎస్‌డిపిఐ) తెలంగాణ రాష్ట్ర కమిటీని ఆదివారం హైదరాబాద్‌లో ఘనంగా ఆవిష్కరించింది. పార్టీ స్థాపన దినోత్సవ వేడుకల సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, మద్దతుదారులు , మీడియా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్‌డిపిఐ జాతీయ ఉపాధ్యక్షులు మహమ్మద్ షఫీ పార్టీ గత 17 సంవత్సరాల పోరాట ప్రస్థానాన్ని, 18వ సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భంగా పార్టీ సాధించిన విజయాలను ప్రస్తావించారు. గ్రామ, వార్డు, పంచాయతీ, మున్సిపల్ మరియు కార్పొరేషన్ స్థాయిల్లో ప్రజా సమస్యలపై పోరాడుతూ ఎస్‌డిపిఐ ఎన్నికల విజయాలను సాధించిందని పేర్కొన్నారు.దేశీయ, అంతర్జాతీయ రాజకీయ పరిణామాలపై మాట్లాడిన ఆయన, ముఖ్యంగా పాలస్తీనా అంశం మరియు ఇజ్రాయెల్‌తో భారతదేశ సంబంధాలపై ఆందోళన వ్యక్తం చేశారు. అధికార భయంతో రాజకీయ నాయకులు పార్టీలు మారడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదని అన్నారు. దేశంలో ప్రజాస్వామ్య విలువలను కాపాడాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. ముస్లింలు మరియు మైనారిటీలలో భయాన్ని సృష్టించి కొన్ని రాజకీయ పార్టీలు ఎన్నికల లబ్ధి పొందుతున్నాయని విమర్శించిన ఆయన, ఎస్‌డిపిఐ మాత్రం న్యాయం, సమానత్వం మరియు ప్రజా సమస్యల పరిష్కారాన్ని లక్ష్యంగా పెట్టుకొని పనిచేస్తోందన్నారు. ప్రజా ఉద్యమాలు మరియు ఆందోళనల ద్వారా మార్పు తీసుకురావడమే పార్టీ లక్ష్యమని స్పష్టం చేశారు.సాహిబా మినాయ్ మాట్లాడుతూ మహిళలు రాజకీయాల్లో మరింత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. మహిళల భాగస్వామ్యం లేకుండా రాజకీయ మార్పు సాధ్యం కాదని పేర్కొన్నారు. మహిళల హక్కులు, సాధికారత మరియు సమాన అవకాశాల కోసం ఎస్‌డిపిఐ కట్టుబడి ఉందని తెలిపారు.ఎస్‌డిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి రియాజ్ ఫరంగిపేటె మాట్లాడుతూ తెలంగాణ, ముఖ్యంగా హైదరాబాద్ రాజకీయాల్లో ఎస్‌డిపిఐ ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా ఎదుగుతుందని అన్నారు. తెలంగాణ రాజకీయాల్లో కేవలం నాయకుల మార్పు మాత్రమే జరిగిందని, మైనారిటీల జీవన పరిస్థితుల్లో గణనీయమైన మార్పు రాలేదని విమర్శించారు. శాసనసభ, పార్లమెంట్‌లలో మైనారిటీల ప్రాతినిధ్యం చాలా తక్కువగా ఉందని పేర్కొంటూ ప్రజాస్వామ్య పరిరక్షణకు ఎస్‌డిపిఐ కట్టుబడి ఉందన్నారు.

జాతీయ వర్కింగ్ కమిటీ సభ్యుడు మాట్లాడుతూ కొత్త తెలంగాణ రాష్ట్ర నాయకత్వానికి అభినందనలు తెలిపారు. త్వరలో మరో ఐదు రాష్ట్రాల్లో కూడా కొత్త కమిటీలను ప్రకటించనున్నట్లు వెల్లడించారు.నూతనంగా ఎన్నికైన రాష్ట్ర అధ్యక్షుడు సయ్యద్ మన్సూర్ షా మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలు, ప్రజల మద్దతుతో తెలంగాణలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని చెప్పారు. జూన్ 21, 2026 తెలంగాణ రాజకీయ చరిత్రలో చిరస్మరణీయ దినంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమం, ప్రజాస్వామ్య పరిరక్షణ మరియు సంస్థాగత బలోపేతానికి సంబంధించిన పలు తీర్మానాలను ఆమోదించినట్లు తెలిపారు.

నూతనంగా ప్రకటించిన ఎస్‌డిపిఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ వివరాలు

సయ్యద్ మన్సూర్ షా -- రాష్ట్ర అధ్యక్షుడు

అలీం ఖాన్ ఫలాకీ -- ఉపాధ్యక్షుడు

అఫ్ఫాన్ బిన్ అల్కోమాన్ -- ప్రధాన కార్యదర్శి

మౌలానా అబ్దుల్ సమద్ -- ప్రధాన కార్యదర్శి

మహమ్మద్ జమీలుద్దీన్ -- కార్యదర్శి

ముఫ్తీ ఇర్ఫాన్ సాబ్రీ -- కార్యదర్శి

మహమ్మద్ మునీబ్ -- ఖజాంచి

అడ్వకేట్ షేక్ మహమ్మద్ ఆబిద్ -- సభ్యుడు

ముఫ్తీ అబ్దుల్ కైఫ్ అస్రార్ -- సభ్యుడు

అబ్దుల్ అజీజ్ -- సభ్యుడు

బషీర్ కె. గద్వాల్ -- సభ్యుడు

అడ్వకేట్ నాసిర్ ఖాలిద్ -- సభ్యుడు

సాజిద్ షేక్ జతియాల్ -- సభ్యుడు

కార్యక్రమం చివరలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అఫ్ఫాన్ బిన్ అల్కోమాన్ వందన సమర్పణ చేసి, జాతీయ నాయకత్వానికి, అతిథులకు, మీడియా ప్రతినిధులకు, కార్యక్రమ విజయానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## జేపీ నగర్, మియాపూర్‌లో శ్రీ సాయి నేచురల్ ఫుడ్స్ ఘన ప్రారంభోత్సవం.

### పాల్గొన్న యలమంచి ఉదయ్ కిరణ్

**మియాపూర్ నీలగిరి వార్త..**

మియాపూర్ జేపీ నగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ సాయి నేచురల్ ఫుడ్స్ సంస్థ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి సంస్థ యాజమాన్యం ఆహ్వానం మేరకు యలమంచి ఉదయ్ కిరణ్ ఛారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు, మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి యలమంచి ఉదయ్ కిరణ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా యలమంచి ఉదయ్ కిరణ్ సంస్థను ప్రారంభించి, నూతన వ్యాపార ప్రయాణాన్ని ప్రారంభిస్తున్న యాజమాన్యానికి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ప్రజలకు ఆరోగ్యకరమైన, సహజసిద్ధమైన ఆహార ఉత్పత్తులను అందించాలనే లక్ష్యంతో ముందుకు వస్తున్న శ్రీ సాయి నేచురల్ ఫుడ్స్ సంస్థ విజయవంతంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.అనంతరం సంస్థ యాజమాన్యం యలమంచి ఉదయ్ కిరణ్ ని శాలువాతో ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలియజేసింది.ఈ కార్యక్రమంలో శివ శంకర్, శివ, వంశీ, ప్రవీణ్, రత్నాచారి, సాయి తదితరులు, పలువురు ప్రముఖులు, పెద్దలు, శ్రేయోభిలాషులు,కుటుంబ సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## లోక్ అదాలత్‌లో 3,800కు పైగా కేసుల పరిష్కారం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**



రాజన్న జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే రాజన్న సిరిసిల్ల జిల్లాలో నిర్వహించిన ాతీయ లోక్ అదాలత్‌లో 3,800కు పైగా కేసులు పరిష్కారమైనట్లు జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తెలిపారు. పరిష్కరించిన కేసుల్లో 265 సాధారణ కేసులు, 23 పెట్టీ కేసులు, 1,043 డ్రంకెన్ డ్రైవ్ కేసులు, 2,419 ట్రాఫిక్ చలాన్ కేసులు, 75 సైబర్ క్రైమ్ కేసులు ఉన్నాయి.అలాగే సైబర్ నేరాల బాధితులకు రూ.22.31 లక్షల మొత్తాన్ని రిఫండ్ చేయాలని కోర్టు ఆదేశించినట్లు ఎస్పీ వెల్లడించారు. లోక్ అదాలత్ ద్వారా కేసుల త్వరిత పరిష్కారం సాధ్యమైందని ఆయన పేర్కొన్నారు.

# మియాపూర్ లక్ష్మీ ఇంపీరియా లో యోగాదినోత్సవం, ఫాదర్స్ డే, 5కె రన్..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త ..**



ప్రపంచ యోగ దినోత్సవం, ఫాదర్స్ డే సందర్భంగా మియాపూర్ లక్ష్మీస్ ఎంపీరియా కమ్యూనిటీ ఆధ్వర్యంలో 5కే రన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం లక్ష్మీస్ ఎంపీరియా ప్రెసిడెంట్ శ్రీను ముప్పరాజు ఆధ్వర్యంలో నిర్వహించబడింది.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ హాజరై జెండా ఊపి 5కే రన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవడం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, సమాజంలో ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. అలాగే పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఆరోగ్యం, ఫిట్‌నెస్ , పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంచాలనే లక్ష్యంతో ఈ 5కే రన్ నిర్వహించబడింది. చిన్నారులు, యువత, మహిళలు, వృద్ధులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. వర్షపు వాతావరణం ఉన్నప్పటికీ పెద్దలు చిన్నారులు ఉత్సాహంగా పరుగెత్తి ఆరోగ్యకరమైన జీవన విధానానికి తమ మద్దతును తెలియజేశారు.ఈ కార్యక్రమానికి ప్లాటినమ్ స్కూల్స్ (మయూరి నగర్), కాల్షియం హాస్పిటల్ (హైదర్‌నగర్), యాక్సిస్ బ్యాంక్ (జేపీ నగర్ శాఖ), ఎస్‌బీఐ (మయూరి నగర్), శ్రీకార జూనియర్ కాలేజ్ అండ్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూట్స్ (మియాపూర్), లక్ష్మీ ఇన్‌ఫ్రా మరియు క్యాస్కేడ్స్ ది నియోపోలిస్ (కోకాపేట్) సంస్థలు

# ముద్రగడ పద్మనాభం ఆరోగ్యంపై కుమారుని అడిగి తెలుసుకున్న తోట

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి కాపు ఉద్యమ నేత, మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం ఆరోగ్యం గురించి వస్తున్న వార్తలపై ఆయన కుమారుడు ముద్రగడ వీర రాఘవరావు స్పష్టత ఇచ్చారు. కిర్లంపూడిలోని ముద్రగడ నివాసానికి వెళ్ళిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి మరియు రాజానగరం నియోజకవర్గ పరిశీలకులు తోట రామకృష్ణ , ముద్రగడ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వీర రాఘవరావు మాట్లాడుతూ, “నాన్న ఆరోగ్యం ప్రస్తుతం నిలకడగా, బాగుంది. వైద్యుల సూచనల మేరకు విశ్రాంతి తీసుకుంటున్నారు. మరో మూడు రోజుల్లో ఆయన పూర్తిగా కోలుకుని సాధారణ స్థితికి చేరుకుంటారు” అని తెలిపారు.



# మహర్షి వేద విజ్ఞాన విద్యాపీఠంలో ఘనంగా 12వ యోగా దినోత్సవ వేడుకలు

**కొవ్వు రు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు?: భారతీయ సాంప్రదాయ ధ్యాన, యోగ విద్యలకు నిలయమైన వాడపల్లి (కొవ్వూరు మండలం) మహర్షి వేద విజ్ఞాన విద్యాపీఠం ఆదివారం నాడు ఆధ్యాత్మిక శోభతో విలసిల్లింది. ప్రపంచవ్యాప్తంగా సాగుతున్న యోగ సాధన స్ఫూర్తితో, ఈ విద్యాపీఠంలో 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. మంగళకరమైన ‘గురు పూజ’తో ప్రారంభమైన ఈ వేడుకల్లో కేంద్ర బాధ్యులు శ్రీ దినేష్ కుమార్ సక్సేనా ముఖ్య ఉపన్యాసం చేశారు. మానసిక వికాసానికి, శారీరక దృఢత్వానికి యోగా మరియు భావాతీత ధ్యానం ఏ విధంగా తోడ్పడతాయో ఆయన సమగ్రంగా వివరించారు. ధ్యాన యోగాలను భారతదేశం ప్రపంచానికి అందించిన అమూల్యమైన వారసత్వ సంపదగా ఆయన అభివర్ణించారు. పూజ్య మహర్షి మహేష్ యోగి ప్రపంచవ్యాప్తంగా 160 కి పైగా దేశాలలో ఈ ధ్యాన మార్గాన్ని విస్తరింపజేసి లక్షలాది మంది జీవితాల్లో వెలుగులు నింపారని, ప్రస్తుతం ఆయన శిష్యులు బ్రహ్మచారి డాక్టర్ గిరీష్ మార్గదర్శకత్వంలో ఈ ఉత్సవాలు అంతటా విజయవంతంగా జరుగుతున్నాయని గుర్తుచేశారు. ఈ వేడుకల ప్రధాన ఆకర్షణగా 108 మంది వేద పండితులు, సిబ్బంది కలిసి చేసిన ధ్యానం, యోగాసనాలు మరియు ప్రాణాయామ ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ విశేష కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు యజువేంద్ర సింగ్, ఆనంద్






# అంతర్జాతీయ యోగ దినోత్సవంలో పాల్గొన్న మంత్రాలయం టిడిపి ఇంచార్జ్ ఎన్. రాఘవేంద్ర రెడ్డి.

**మంత్రాలయం జూన్ 21 నీలగిరి వార్త**

మంత్రాలయం మండల కేంద్రంలోని పరిమళ విద్యానికేతన్ పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా యోగ డే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రాలయం టీడీపీ ఇంచార్జ్ ఎన్.రాఘవేంద్ర రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మంత్రాలయం మఠం మేనేజర్ ఎస్.కే. శ్రీనివాసరావు, ఎంపీడీవో నూర్జహాన్, ఎంఈవో నాగభూషణం, రాగన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి టిడిపి ఇన్చార్జి రాఘవేంద్ర రెడ్డి వివిధ యోగాసనాలు నిర్వహించి యోగా ప్రాముఖ్యతను వివరించారు. ప్రతిరోజూ యోగా చేయడం వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని, విద్యార్థులు చిన్నప్పటి నుంచే యోగాను తమ దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.



# ఈత క్రీడాకారులను ప్రోత్సహించండి: కోచ్ సూర్య

**కొవ్వురు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా కొవ్వూరులోని గోదావరి నది తీరంలో ఈత క్రీడాకారులచే యోగాసనాలను వేయించి, ఈత ప్రాముఖ్యతను కోచ్ దార్ల సూర్య భాయ్ వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చిన్నారులకు నేలపైనే కాకుండా నీటిలో కూడా యోగాసనాలు వేయడంపై ప్రత్యేక శిక్షణ ఇచ్చామని, తద్వారా నీటి ప్రమాదాల నుండి తమను తాము కాపాడుకోవడంతో పాటు ఇతరులను రక్షించే నైపుణ్యాన్ని వారు పెంపొందించుకుంటారని పేర్కొన్నారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ నుండి జాతీయ, అంతర్జాతీయ స్థాయి ఈత పోటీల్లో పతకాలు సాధించలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేసిన ఆయన, ప్రభుత్వం తగిన ప్రోత్సాహకాలు అందిస్తే రాష్ట్రం నుండి గొప్ప ఈత క్రీడాకారులను తయారుచేసి పతకాలు సాధించేలా చేయగలమని ధీమా వ్యక్తం చేశారు. గత నెల రోజులుగా చిన్నారులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చామని, ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, స్థానిక ప్రజలకు మరియు గోవు గౌతమ గోదావరి పరిరక్షణ సమితి సభ్యుడు వై.కె. శ్రీనివాస్‌కు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.



# శ్రీ మఠం లో రజత గజవాహనంపై శ్రీ ప్రహ్లాద రాయరు ఊరేగింపు.

**మంత్రాలయం జూన్ 21 నీలగిరి వార్త**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠంలో ఆదివారం రాత్రి రథోత్సవం కనులపండుగగా జరిగింది. కొయ్య,రజత, బంగారు,నవరత్న రథోత్సవం పై శ్రీ ప్రహ్లాదుని ఉత్సవ మూర్తిని కొలువంచి శ్రీ మఠం ప్రాకారంలో నమో రాఘవేంద్ర నామస్మరణ తో అంగరంగా వైభవంగా ఊరేగించారు. అంతకుముందు డోలోత్సవ మంటపంలో పాదపూజ, సర్వసేవ, పూర్ణసేవ కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. అనంతరం మృత్తికా బృందావనాన్ని బంగారు పల్లకిలో ఉంచి వేద పండితుల మంత్రోచ్ఛారణలు, మంగళ వాయిద్యాల నడుమ ప్రాకారం చుట్టూ ఊరేగించారు.

ఆదివారం సెలవు దినం కావడంతో భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. మూల బృందావనం, మంచాలమ్మ అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. భక్తుల రద్దీ దృష్ట్యా మఠం అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. మూల బృందావనానికి పంచామృతాభిషేకం, క్షీరాభిషేకం చేసి బంగారు కవచాలు, పట్టు వస్త్రాలు, వివిధ పుష్పాలతో శోభాయమానంగా అలంకరించి మహా మంగళహారతి, నైవేద్యం సమర్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీ మఠం దివాన్ శ్రీనాథ్ ఆచార్, మేనేజర్ ఎస్కే శ్రీనివాసరావు, పీఆర్వో పురాణిక్ అనంత, ధార్మిక అధికారి శ్రీపతి,సహాయ పీఆర్వో హొన్నళ్ళి వ్యాసరాజ్ ఆచార్, తదితరులు పాల్గొన్నారు.



# పుట్టినరోజు వేడుకకు హాజరై చిన్నారిని ఆశీర్వదించిన

**బిసం.చెన్నకేశవ రెడ్డి ఉమ్మడి పాలమూరు జిల్లా మాజీ సి డి సి చైర్మన్**

**నేటి వాస్తవాలు. జూన్ 21.పెద్దమందడి. వనపర్తి జిల్లా ప్రతినిధి.**

కొత్తకోట పట్టణ కేంద్రంలోని , ఆదివారం రోజు ఆర్కే ఫంక్షన్ హాల్లో జరిగిన కొత్తకోట పట్టణ కేంద్రానికి చెందిన వేముల.జనార్ధన్ రెడ్డి మనవడి పుట్టినరోజు వేడుకలో పాల్గొని, చిన్నారిని ఆశీర్వదించి తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలిపిన ఉమ్మడి పాలమూరు జిల్లా సిడిపి మాజీ చైర్మన్ బిసం.చెన్నకేశవ రెడ్డి గారు. ఈ సందర్భంగా బి. చెన్నకేశవరెడ్డి మాట్లాడుతూ, పిల్లల జీవితాల్లో మరుపురాని కొన్ని రోజులు ఉంటాయని అలాంటి రోజులను ఈ విధంగా గుర్తుంచుకొని వేడుక చేసుకోవడం వారి భవిష్యత్తులో మధుర జ్ఞాపకాలుగా మిగిలిపోతాయని పుట్టినరోజు వేడుకలు నిర్వహించిన తల్లిదండ్రులను అభినందించారు. పుట్టినరోజు సందర్భంగా దేవుడు చల్లని దీవెనలు నీపై ఎప్పుడూ ఉండాలని నువ్వు కోరుకున్న వన్ని సాధించాలని మనస్ఫూర్తిగా దీవించారు. ఈ చెల్లి ప్రాయం నుండి నువ్వు, ఎదిగి ప్రతి అడుగు విజయవంతం కావాలని కోరుకుంటూ.. పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసి రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో, ఎం.యుగంధర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు లక్ష్మీ గోవింద్ నాయుడు, మాజీ సర్పంచులు లక్ష్మణ్ నాయక్, గోపాల్ నాయక్, జలంధర్ రెడ్డి, నక్క నరేష్, వహీదు, సీత మొగులన్న, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# నిత్య యోగా సాధనతోనే సంపూర్ణ ఆరోగ్యం, మానసిక ప్రశాంతత: ఎమ్మెల్యే ముప్పిడి

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు : యోగా కేవలం శారీరక వ్యాయామం మాత్రమే కాదని అది భారతీయ సంస్కృతంలో భాగమైన ఒక అద్భుతమైన జీవన విధానమని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఆదివారం కొవ్వూరు పట్టణంలోని సంస్కృత పాఠశాల ఆవరణలో ఘనంగా నిర్వహించిన “యోగాంధ్ర – 2026” కార్యక్రమంలో శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన స్వయంగా యోగాసనాలు వేసి అందరికీ స్ఫూర్తినిచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, “నేటి ఉరుకుల పరుగుల జీవనశైలిలో ఒత్తిడి, ఆందోళనలు సహజం. యోగా చేయడం ద్వారా రక్తపోటు, మధుమేహం వంటి దీర్ఘకాలిక వ్యాధులను నియంత్రించుకోవడమే కాకుండా, ఏకాగ్రతను పెంచుకోవచ్చు. క్రమం తప్పకుండా ప్రాణాయామం, ధ్యానం చేయడం వల్ల మనసు ప్రశాంతంగా ఉండి, నిర్ణయాత్మక శక్తి మెరుగుపడుతుంది. ఇది మనిషికి శారీరక దృఢత్వాన్ని, మానసిక స్థైర్యాన్ని మరియు ఆధ్యాత్మిక వికాసాన్ని ప్రసాదిస్తుంది” అని వివరించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఈ “యోగాంధ్ర – 2026” కార్యక్రమానికి ప్రజల నుంచి వస్తున్న విశేష స్పందన అభినందనీయమన్నారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, యువతతో పాటు అన్ని వయసుల వారు యోగాను తమ దైనందిన జీవితంలో ఒక భాగంగా చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ సూరపనేని చిన్ని ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు, యోగా సాధకులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.





# యుద్ధాలను తరిమేద్దాం!

యుద్ధ విరమణ
అబద్ధాలకోరని
కాల్పుల విరమణ
కాటేసి చాటుతుంది

ఇప్పుడు
యుద్ధమంటే
ఆయుధాలు అమ్ముకోవడమే
అమ్మాలంటే
కొనేవాళ్లు ఉండాలి కదా!?
కొనాలంటే
యుద్ధాలు జరగాలి కదా!?

అందుకే ప్రపంచంలో
నిత్యం యుద్ధాలు
ఎక్కడో ఒకచోట
జరుగుతూనే ఉండాలి
అందుకోసం
మత విద్వేషాలతో
మతాలనూ రెచ్చగొడుతున్నారు

యుద్ధాలకు
సవాలక్ష కారణాలను
ప్రపంచ సమాజంపై
అగ్రరాజ్యాలు
విత్తనాల్లా వెదజల్లుతున్నాయి

అబద్ధాల యుద్ధాలలో
ఆయుధ వ్యాపారమంటే
అన్ని వ్యాపారాలను
లొంగదీసుకుని
ప్రపంచ దేశాలపై
ఆధిపత్యం చెలాయించడమే

అందుకే అగ్రరాజ్యాలు
అహంకారంతో వ్యవహరిస్తూ
శాంతి జపం పేరుతో
కొంగ జపం చేస్తూ
యుద్ధాలను
ఉసిగొలుపుతున్నాయి
ప్రపంచ యుద్ధాలు
మానవమనుగడకే ప్రశ్నార్థ
కమవున్నాయి

ఇకనైనా
ప్రపంచ మానవ సమాజం
మానవతను చాటేందుకు
ఏకతాటిపైకి రావాలి
విధ్వంసకర యుద్ధాలను
సమాజం నుండి
తరిమేసేందుకు
ప్రపంచ శాంతి కోసం
పిడికిళ్ళుబిగించాలి!!



కట్టెకోల చిన నరసయ్య
9951260316

(యుద్ధ విరమణ అనంతరం
లెబనాన్ పై ఇజ్రాయిల్
దాడులను నిరసిస్తూ.....)

# ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు

## ముఖ్య అతిథులుగా పాల్గొన్న మాజీ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్

**నీలగిరి వార్త కుత్బుల్లాపూర్ ప్రతినిధి టి రమేష్ :**

శివశక్తి ధ్యాన యోగ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు మల్లేష్ గారి ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ రోజు టీ ఎస్ ఐ ఐ సి కాలనీలోని మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్‌లో యోగా దినోత్సవ కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ మరియు డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూమానవ జీవితంలో శారీరక, మానసిక ఆరోగ్యానికి యోగా ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. నేటి ఉరుకుల పరుగుల జీవితంలో ప్రతి ఒక్కరూ ఒత్తిడిని అధిగమించడానికి, నిత్యం ఆరోగ్యంగా ఉండటానికి ప్రతిరోజూ యోగాను తమ జీవనశైలిలో భాగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. సమాజంలో ఆరోగ్య చైతన్యాన్ని నింపుతూ ఇటువంటి మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన ట్రస్ట్ నిర్వాహకులు మల్లేష్ ని మరియు వారి బృందాన్ని ఈ సందర్భంగా వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధులు, కాలనీ పెద్దలు, మహిళలు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని యోగాసనాలు వేశారు.




# జీడిమెట్ల పైప్‌లైన్ రోడ్డులో రేన్ వాటర్ లైన్ పనుల పరిశీలించిన చెరుకుపల్లి భరత్ సింహా రెడ్డి

**నీలగిరి వార్త కుత్బుల్లాపూర్ ప్రతినిధి టి రమేష్ :**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల డివిజన్ (పేట్ బషీరాబాద్ డివిజన్) పరిధిలోని జీడిమెట్ల పైప్‌లైన్ రోడ్డులో ఉన్న సాటిలైట్ టౌన్షిప్ అపార్ట్మెంట్ వాసులు ఎదుర్కొంటున్న సమస్యలపై బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి పర్యటించారు. రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని నూతనంగా నిర్మిస్తున్న రేన్ వాటర్ లైన్ పనులను పరిశీలించి అపార్ట్మెంట్ వాసులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పనులను వేగవంతంగా పూర్తి చేసి, వర్షాకాలంలో నీటి నిల్వ సమస్యలు తలెత్తకుండా తగిన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆయన కోరారు. ఈ కార్యక్రమం లో అపార్ట్మెంట్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి,ప్రవీణ్,సరస్వతి,హన్మంత్ రావు,మహేష్ రెడ్డి,నేగి,శ్రీనివాస్ రాజు,వినోద్ గౌడ్,జనార్ధన్,పాపయ్య దొర తదితరులు పాల్గొన్నారు.




# అమ్మవారి కృప కరుణ కటాక్షాలు ప్రజలందరిపై సంపూర్ణంగా ఉండాలి

## బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్

**నీలగిరి వార్త కుత్బుల్లాపూర్ ప్రతినిధి టి రమేష్ :**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని 126 – జగద్గిరిగుట్ట డివిజన్ సీసల బస్తిలోని శ్రీ వైష్ణవి దుర్గ దేవాలయంలో జై గురు నవదుర్గ సేవాసమితి ఆధ్వర్యంలో నిర్వహించిన దేవాలయ వార్షికోత్సవ కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ వైష్ణవి దుర్గా అమ్మవార్ల కరుణా కటాక్షాలు ప్రజలందరిపై సంపూర్ణంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్, డివిజన్ అధ్యక్షులు రుద్రా అశోక్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, జై గురు నవదుర్గ సేవాసమితి ట్రస్ట్ సభ్యులు శ్రీకాంతాచార్యులు, జైహింద్, రాఘవేందర్, కపిరాజు, రంగనాథ్, కర్ణ, నాయకులు మల్లేష్ గౌడ్, పాపి రెడ్డి, విటల్ ముదిరాజ్, బ్రహ్మానంద చారి, దాసు, రమేష్, ప్రభాకర్, మెట్ల శీను, దాసు, విగ్నేష్, ముంతాజ్, సంతోష్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.





# ఉచిత వైద్య శిబిరాన్ని సందర్శించిన తెలంగాణ స్టేట్ ప్రోటోకాల్ కో ఆర్డినేషన్ వైస్ చైర్మన్ బొంగునూరి కిషోర్ రెడ్డి

**నీలగిరి వార్త కుత్బుల్లాపూర్ ప్రతినిధి టి రమేష్ :**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని దుల్లపల్లి సొసైటీ బ్యాంక్ వికార్ సెక్షన్ కాలనీ, జెడ్ పి హెచ్ ఎస్ స్కూల్ దగ్గర, నిర్వహించిన 47 వ ఉచిత వైద్య శిబిరాన్ని తెలంగాణ స్టేట్ ప్రోటోకాల్ ఛ కో ఆర్డినేషన్ వైస్ చైర్మన్ బొంగునూరి కిషోర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా కిషోర్ రెడ్డి గారు మాట్లాడుతూ, దుల్లపల్లి సొసైటీ బ్యాంక్ వికార్ సెక్షన్ కాలనీ వాసులు ఈ ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని మీడియా సమావేశంలో తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పి ఎ సి ఎస్ చైర్మన్ నరేందర్ రాజు , మాజీ ఎంపీటీసీ మల్లేష్, మాజీ కౌన్సలర్ శివకుమార్ గౌడ్, భాస్కర్ గౌడ్, బోగారం వెంకటేష్, ఐలేష్ యాదవ్, దప్పు నరేందర్, సాధు యాదవ్, శివారెడ్డి, సొసైటీ బ్యాంక్ వికార్ సెక్షన్ కాలనీ వాసులు మరియు టీమ్ బికెఆర్ సభ్యులు పాల్గొన్నారు.






# తెలంగాణ చరిత్రలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ స్థానం చిరస్థాయిగా నిలిచిపోతుంది

## మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్

**నీలగిరి వార్త కుత్బుల్లాపూర్ ప్రతినిధి టి రమేష్ :**

తెలంగాణ చరిత్రలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ చిరస్థాయిగా నిలిచిపోతుందని జగద్గిరిగుట్ట డివిజన్ మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్ అన్నారు. ఆదివారం జై శంకర్ సార్ వర్ధంతిని పురస్కరించుకొని జగద్గిరిగుట్ట లోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటులో జయశంకర్ సార్ చేసిన కృషి తెలంగాణ ప్రజల గుండెల్లో ఎప్పటికీ నిలిచిపోతుందన్నారు. బి ఆర్ ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు తో కలిసి ఉద్యమ వ్యూహాలను రచించి కెసిఆర్ కు వెన్నుదన్నుగా ఉన్నారని గుర్తు చేశారు. ఆయన తుది శ్వాస వరకు ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు కోసం పరితపించిన నిస్వార్ధ నాయకుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు హనుమంతు చారి, బిక్షపతి చారి, శ్రీనివాస చారి, బ్రహ్మానంద చారి, మనోహర్ చారి, వెంకటేష్ చారి, రాజు చారి, తిరుపతి చారి, శ్రీశైలం చారి, రమణ చారి, వేణుగోపాల చారి, స్వామి చారి, తదితరులు పాల్గొన్నారు.




# యువత స్వయం ఉపాధి అవకాశాలను సృష్టించుకుంటూముందుకు సాగాలి

## నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి

**నీలగిరి వార్త కుత్బుల్లాపూర్ ప్రతినిధి టి రమేష్ :**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బాచుపల్లి పరిధిలోని రాజీవ్ గాంధీ నగర్‌లో భూపాల్ నూతనంగా ఏర్పాటు చేసుకున్న శివ డిజిటల్ కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, యువత స్వయం ఉపాధి అవకాశాలను సృష్టించుకుంటూ వ్యాపార రంగంలో ముందుకు రావడం అభినందనీయమని పేర్కొన్నారు. శివ డిజిటల్ స్థానిక ప్రజలకు నాణ్యమైన సేవలు అందిస్తూ విజయవంతంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ప్రజలకు అవసరమైన డిజిటల్ సేవలు అందుబాటులోకి రావడం ప్రాంత అభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ కొలన్ కృష్ణ రెడ్డి, నిజాంపేట్ సర్కిల్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొలన్ వీరేందర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ జీవన్ రెడ్డి, తాతి రెడ్డి, మౌలేశ్వర్ రావు, చిట్ల దివాకర్, ఏరోళ్ళ విష్ణు, మద్ది నారాయణ రెడ్డి, కొలన్ బాల్ రెడ్డి, ఆలేటి శ్రీనివాస్, మహేష్, సంజీవ రెడ్డి,





# యోగాదినోత్సవ వేడుకలలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న డి ఎస్పీ సతీష్ రెడ్డి..

**రామచంద్రపురం నీలగిరి వార్త ..**

అంతర్జాతీయ యోగా దినోత్సవం 2026 సందర్భంగా, బీహెచ్ఈఎల్ వాకింగ్ టీం ఆధ్వర్యంలో బిహెచ్ఇఎల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యోగా దినోత్సవం వేడుకలను నిర్వహించారు, ఈ కార్యక్రమంలో డిఎస్పి సతీష్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో యోగా ప్రాముఖ్యత గురించి, లాభాల గురించి వివరించి, యోగా ఆసనాలు సాధన చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో భారతి నగర్ బిజెపి సీనియర్ నాయకులు కంజర్ల కృష్ణమూర్తి, వెంకట్ రెడ్డి ,హనుమంతరావు , పవన్ , ధీరజ్ సుబ్బారావు ,చంద్రం, చంద్రారెడ్డి, జనార్దన్ రెడ్డి, రామకృష్ణ, బసవరాజు, శ్రీనివాసరావు, బాలకృష్ణ, చంద్రశేఖర్ ,గోపాల్ రెడ్డి, సాయి వెంకట హర్ష, శ్రీధర్ రెడ్డి ,వెంకన్న, పోచయ్య, బాల నరసింహ, శేషగిరి ,శ్రీనివాస్, హేమాద్రి, సత్యనారాయణ, తదితర వాకింగ్ సభ్యులు పాల్గొన్నారు.





# ఘనంగా కె.యం.ప్రతాప్ జన్మదిన వేడుకలు

**నీలగిరి వార్త కుత్బుల్లాపూర్ ప్రతినిధి టి రమేష్ :**




రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు,కె.యం.ప్రతాప్ జన్మదినం సందర్భంగా, కుత్బుల్లాపూర్ నియోజక వర్గం పరిధిలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,వివిధ కాలనీల,బస్తీల సంక్షేమ సంఘం నాయకులు, కార్మిక నాయకులుఘనంగా నిర్వహించారు. కుత్బుల్లాపూర్ గ్రామంలోని సి.పి.ఆర్. కాలనీలో గల ప్రతాప్ నివాసం వద్ద పుట్టినరోజు కేకును కట్ చేసి జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. జన్మదిన వేడుకలలో భాగంగా, హెచ్.ఎం.టి. కాలనీలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి రషీద్,ఎండి సిరాజ్ ఆధ్వర్యంలో నిర్మాణ్ డిసేబుల్డ్ ఒకేషనల్ ట్రైనింగ్ కం ప్రొడక్షన్ సెంటర్ లో విద్యార్థులకు పండ్లు,పాలు, బ్రెడ్, ను పంచిపెట్టారు. కుత్బుల్లాపూర్ గ్రామంలోని శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ ఆవరణలో శ్రీ రామాంజనేయ యువజన సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. నందానగర్ లో గల కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కేక్ ను కట్ చేసి జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ, ప్రతాప్ కి జన్మదిన శుభాకాంక్షలను తెలియజేస్తూ, ఎంతోమంది కార్యకర్తలను నాయకులుగా తీర్చిదిద్దిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి యొక్క సమస్యలను పరిష్కరించడంలో ముందుంటారన్నారు. వారు ఇలాంటి పుట్టినరోజులు ఎన్నో జరుపుకోవాలని భగవంతుని వేడుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ కాలనీలా, బస్తీల సంక్షేమ సంఘం నాయకులు, కార్మిక నాయకులు, కర్షకులు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచానికే గొప్ప అత్యంత సంపద యోగ యోగా గురువులకు సన్మాన కార్యక్రమం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని శ్రీ సర్వదేవత పరంజ్యోతి భగవతి ఆలయంలో ప్రపంచ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఐవిఎఫ్,కామారెడ్డి రక్తదాతల సమూహం,ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో యోగా గురువులకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు, ఐవిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎర్రం చంద్రశేఖర్ లు మాట్లాడుతూ యోగాతో శారీరక ఆరోగ్యమే కాక మానసిక ఆరోగ్యం సమకూరుతుందని పాఠశాల స్థాయిలోనే యోగాను ఒక సబ్జెక్టుగా తీసుకొని విద్యార్థులకు నేర్పించాల్సిన అవసరం ఉన్నదని, ఎన్నో సంవత్సరాల నుండి నిస్వార్థంగా యోగ పై అవగాహన కల్పిస్తూ వేలాది మందికి యోగ ప్రాధాన్యతను తెలియజేసిన గురువులు గరిపల్లి అంజయ్య, తిమ్మారెడ్డిగారి అంతి రెడ్డి,బండి రాములు,అర్వపల్లి రమేష్, ఎల్లంకి సుదర్శన్ లను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐవిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి దొంతి సుధాకర్, కోశాధికారి కస్వ వెంకన్న, ఉపాధ్యక్షులు రాజూరి మనోహర్, కొత్త భీమ్ రాజ్,ఆధ్యాత్మిక విభాగం కోశాధికారి నంగునూరి కాశీనాథం లు పాల్గొనడం జరిగింది.



# పెండింగ్ లో ఉన్న 6 డిఏలను విడుదల చేయాలి

**పిఆర్సిని వెంటనే ప్రకటించాలి**

ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి జూన్ 21: తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా కార్యవర్గ సమావేశం ఆదివారం ఉదయం జిల్లా అధ్యక్షులు ఎల్ గోపీచంద్ అధ్యక్షతన ఖమ్మం నగరంలోని మంచికంటి భవన్ లో నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్ష, గౌరవ అధ్యక్షులు ఎల్ గోపీచంద్, వి. మల్లికార్జునరావులు మాట్లాడుతూ ప్రభుత్వం రిటైర్ అయిన ఉద్యోగస్తుల బకాయిలను చెల్లించకుండా, 6 డిఎలను విడుదల చేయకుండా పిఆర్సి ని ప్రకటించకుండా ఎంప్లాయ్ హెల్త్ కార్డ్స్ కి సంబంధించిన ట్రస్ట్ ను ఏర్పాటు చేయకుండా, హడావిడిగా ఉద్యోగుల మరియు పెన్షనర్ల వేతనాల నుండి 1.5% నగదును మే నెల వేతనాల నుండి మినహాయించడం జరిగిందని. కేవలం హెల్త్ కేర్ ట్రస్ట్ ను మాత్రమే ఏర్పాటు చేశారు కానీ దాని సమావేశం నిర్వహించడం కానీ మార్గదర్శకాలు విడుదల చేయటం గాని పానెల్ ఆసుపత్రులను నిర్ణయించడం గానీ జరగలేదని హెల్త్ కార్డులు అందించేయలేదని, కోత విధించి 20 రోజులు గడిచినను దాని ప్రయోజనాలు ఏ ఒక్కరికి అందలేదని ఈ మధ్యకాలంలో ఆసుపత్రి పాలైన వారు స్వంత ఖర్చుల తోటే వైద్యం చేయించుకోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తూ వెంటనే నగదు రహిత వైద్యాన్ని అందించాలని, రిటైర్ అయిన ఉద్యోగస్తులకు వెంటనే పెండింగ్లో ఉన్న ఆరు డి ఏ లను విడుదల చేయాలని పిఆర్సిని వెంటనే ప్రకటించాలని, సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేయడం జరిగింది. సమావేశంలో ఇంచార్జ ప్రధాన కార్యదర్శి శ్రీ నెల్లూరి వీరబాబు గత నాలుగు నెలలుగా జరిగిన కార్యకలాపాల నివేదిక ప్రవేశ పెడుతూ సంఘం తరపున రిటైర్ అయిన ఉద్యోగస్తులకు పెన్షన్ ఇప్పించడం మరియు పెన్షనర్లు ఎవరైనా మరణించినట్లయితే వారి జీవిత భాగస్వాములకు ఫ్యామిలీ పెన్షన్ ఇప్పించుటకు కృషి చేయడంతో పాటు కోల్ మైన్స్ ఎంప్లాయిస్ కు సంబంధించిన సమస్యలపై రెప్రజెంటేషన్ చేయటం జరిగిందని ఆర్టీసీ సమ్మెకు మద్దతు తెలియజేయతూ వారి సమస్యలపై నిరంతరం పోరాడుతున్నామని ఏపీఎస్ పెన్షనర్ల కనీస పెన్షన్ 9000 పెంచడానికి నిరంతర కృషి చేస్తున్నామని తెలియ చేయడం జరిగింది కార్యదర్శి నివేదికపై ఖమ్మం జిల్లాలో కల 12 డివిజన్ల బాధ్యులు పాల్గొని వారి సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. సమావేశంలో ఈ మధ్యకాలంలో రిటైర్ అయిన ఉద్యోగస్తుల్ని సన్మానించి సంఘంలోకి ఆహ్వానించడం జరిగింది. సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు శ్రీమతి పి ఝాన్సీ కుమారి,వై రవికుమార్, జిల్లా కార్యదర్శులు వై. శ్రీనివాసరావు, కే కుటుంబరావు, వైకుంతరావు, భాస్కర్ రెడ్డి, మీరా ఖాన్, లక్ష్మణరావు, కె రాములమ్మ చిట్టెమ్మ,రమణశేఖరంఆంజనేయులు, అంజయ్య, గణపతి, స్వామి, ప్రసాద్, రాజేంద్రప్రసాద్, శ్రీధర్ రావు, రామకృష్ణ, వెంకటేశ్వరావు చంద్రశేఖరరావు భాస్కరన్, రంగయ్య, యం నరసింహరావు లు తదితరులు పాల్గొన్నారు.




## అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడిటేషన్ కార్డులు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలి

### ఆల్ ఇండియా జర్నలిస్ట్ ప్రొటెక్షన్ ఫోర్స్ డిమాండ్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

అఖిల భారతీయ జర్నలిస్టు ప్రొటెక్షన్ ఫోర్స్ నిజామాబాద్ జిల్లా ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన సమావేశానికి కామారెడ్డి జిల్లా అడక్ కమిటీ ప్రతినిధులు గర్దాస్ చంద్ర శేఖర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా అఖిల భారతీయ జర్నలిస్టు ప్రొటెక్షన్ ఫోర్స్ నిజామాబాద్ జిల్లా కన్వీనర్ డీ.ఎల్.ఎన్.చారి మాట్లాడుతూ, అర్హత కలిగిన ప్రతి జర్నలిస్టుకు ప్రభుత్వం అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే జర్నలిస్టుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రతి జర్నలిస్టుకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలు, వారి హక్కుల పరిరక్షణ, సంక్షేమ కార్యక్రమాల అమలుపై సమావేశంలో చర్చించినట్లు తెలిపారు. జర్నలిస్టుల ఐక్యతతోనే వారి సమస్యలకు పరిష్కారం సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు. జర్నలిస్ట్ ల సమస్య ల పై యూనియన్ ఎల్లవేళలా ముందుంటుందని అన్నారు.
ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్, నరసింహులు, రమేష్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



# ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో హరిత హారం.

**దూపకుంట రోడ్‌లో మొక్కలు నాటిన బీజేపీ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్.**

**పర్యావరణ పరిరక్షణలో బీజేపీ ముందడుగు.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

భారత ప్రధాని నరేంద్ర మోదీ విజయవంతమైన 12 సంవత్సరాల సుపరిపాలన, దేశ వికాసం ప్రజా సంక్షేమ కార్యక్రమాలను పురస్కరించుకుని బిజెపి రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు వరంగల్ జిల్లాలో ప్రత్యేక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ ఓబిసి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గంధమల్ల ఆనంద్ గౌడ్ ఆదేశానుసారం, అలాగే బీజేపీ ఓబీసీ మోర్చ వరంగల్ జిల్లా కన్వీనర్ కూచన క్రాంతి కుమార్, కర్నె రవీందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్, మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర, రాష్ట్ర అధికార ప్రతినిధి వన్నాల వెంకటరమణ పాల్గొన్నారు.ాదీజ మోర్చా వరంగల్ తూర్పు నియోజకవర్గ కన్వీనర్ కర్నె రవీందర్ ఆధ్వర్యంలో 41వ డివిజన్ పరిధిలోని శంభునిపేట దూపకుంట రోడ్‌లో గల హనుమాన్ దేవాలయం వద్ద మొక్కలు నాటే కార్యక్రమంలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఆలయ ప్రాంగణంలో పలు రకాల మొక్కలను నాటారు. ఈ సందర్భంగా గంట రవికుమార్ మాట్లాడుతూగత 12 ఏళ్లుగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశాన్ని ప్రగతి పథంలో నడిపిస్తూ, బడుగు, బలహీన, ఓబీసీ సంక్షేమానికి పెద్దపీట వేశారని కొనియాడారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రతి పేదవాడి ఇంటికి చేరుతున్నాయని, మోదీ నాయకత్వంలో భారతదేశం అంతర్జాతీయంగా అగ్రగామిగా నిలిచిందని స్పష్టం చేశారు. ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తాళ్ల పెల్లి అర్జున్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి బన్న ప్రభాకర్, జిల్లా ఉపాధ్యక్షులు బైరి నాగరాజు, జిల్లా నాయకులు పొనుగోటి వెంకట్,అంకాల జనార్ధన్, మాదాసు రాజు, మోహన చారి, షేర్ల అనిల్, కర్నే వాసుదేవ్, పోలేపాక జనార్ధన్, సుంకరి రాజు, జపాట వీరన్న, సుంకరి రాజు, కర్నే వరుణ్ కార్యకర్తలు పాల్గొన్నారు.



## రామన్నపేట లో ఘనంగా ప్రొఫెసర్ జయ శంకర్ సార్ వర్దంతి వేడుకలు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

నగరంలోని 29 వ డివిజన్ రామన్నపేట గ్రంథాలయం వద్ద తెలంగాణ సిద్దాంతకర్త ప్రొఫసర్ జయ శంకర్ సార్ 15 వ వర్ధంతి వేడుకలు బి ఆర్ ఎస్ కో ఆర్డినేషన్ కమిటీ నాయకులు తాళ్లపెల్లి రమేష్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు రాచర్ల రాము, మాజీ అధ్యక్షులు కొడకండ్ల సదాంత్ పూలమాల వేసి నివాళ్ళు అర్పించారు. అనంతరం తాళ్లపెల్లి రమేష్ , రాచర్ల రాము మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం మొట్ట మొదటగా గళాన్ని వినిపించిన మహానుభావులు ప్రొఫెసర్ జయ శంకర్ సార్ అన్నారు. తెలంగాణ తొలిదశ, మలిదశ ఉద్యమం లో ఆయన కీలక పాత్ర పోషించారని, ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం పెద్ద ఎత్తున పండ్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమం లో పూజారి కుమారస్వామి, గట్టు చందు, గుండు శ్రీనివాస్, మాల్వే రాజు, క్రాంతి, మామూనూరి రాజు, జర్నలిస్ట్ వెంకన్న,చంటి, అరుణ్, కరుణాకర్, జ్యోతి, లలిత, నాగమణి, ప్రేమ్, రవి తదితరులు పాల్గొన్నారు.



# పారిశుద్ధ్యం పై రాజీ లేదు.

**నిబంధనలు ఉల్లంఘిస్తే జరిమానాలు తప్పవు.**

**ట్రాఫిక్‌కు అంతరాయం కల్పిస్తూ, అపరిశుభ్రంగా నిర్వహిస్తున్న టీ దుకాణం పై జరిమానా విధించిన జీడబ్ల్యూఎంసీ ఇన్‌చార్జ్ కమిషనర్ చాహాత్ బాజ్‌పాయి.**



**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

ఎస్ఐఆర్--2026 కార్యక్రమంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు నిర్వహించిన 2కే రన్‌లో పాల్గొనేందుకు ఆదివారం కాశిబుగ్గ కూడలికి చేరుకున్న హన్మకొండ జిల్లా కలెక్టర్ మరియు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ (జీడబ్ల్యూఎంసీ) ఇన్‌చార్జ్ కమిషనర్ చాహాత్ బాజ్‌పాయి, మార్గమధ్యంలో ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తూ నిర్వహిస్తున్న ఓ టీ దుకాణాన్ని గుర్తించారు. కూడలి సమీపంలో నాలుగు చక్రాల బండిపై టీ విక్రయిస్తూ వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలిగిస్తున్న దుకాణదారుని వద్దకు స్వయంగా వెళ్లిన కలెక్టర్, ప్రజలకు మరియు వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా వెంటనే దుకాణాన్ని అనువైన ప్రదేశానికి తరలించాలని సూచించారు. అదే సమయంలో దుకాణం పరిసర ప్రాంతంలో ఉపయోగించిన టీ కప్పులు, ఇతర వ్యర్థాలను రోడ్డుపై అస్తవ్యస్తంగా పడేయడం గమనించిన కలెక్టర్, పారిశుద్ధ్య నిబంధనలను పాటించకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజారోగ్యానికి హాని కలిగించే విధంగా అపరిశుభ్ర వాతావరణాన్ని సృష్టించడం సహించబోమని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా జీడబ్ల్యూఎంసీ మెడికల్ అధికారిని ఆదేశించి, ఘన వ్యర్థాల నిర్వహణ నిబంధనలను ఉల్లంఘించినందుకు సంబంధిత దుకాణదారునిపై వెయ్యి రూపాయల జరిమానా విధించారు. నగరాన్ని పరిశుభ్రంగా, సుందరంగా ఉంచడం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్న ఇన్‌చార్జ్ కమిషనర్ చాహాత్ బాజ్‌పాయి, రహదారులపై చెత్త వేయకుండా, వ్యర్థాలను నిర్దేశిత ప్రదేశాల్లోనే వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించే విధంగా వ్యాపార కార్యకలాపాలు నిర్వహించరాదని, పారిశుద్ధ్య నిబంధనలను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు కొనసాగుతాయని హెచ్చరించారు."పరిశుభ్రమైన నగర నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, పారిశుద్ధ్య నిబంధనలను పాటించడం సామాజిక బాధ్యతగా భావించాలని చాహాత్ బాజ్‌పాయి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాశిబుగ్గ ఉప కమిషనర్ ప్రసన్న రాణి, ఎం హెచ్ ఓ డాక్టర్ రాజేష్ కలెక్టర్ వెంట ఉన్నారు.

Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No:

రంగసాయిపేట శ్రీ సాయి నగర్ కాలనీలో.

## ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ సార్ 15వ వర్ధంతి వేడుకలు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

నగరంలోని 42వ డివిజన్ రంగసాయిపేట శ్రీ సాయి నగర్ కాలనీ లోని జయశంకర్ సార్ విగ్రహం వద్ద సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ 15వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలను శ్రీ సాయి నగర్ కాలనీ సొసైటీ కమిటీ సభ్యులు కాలనీలోని జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సాయి నగర్ కాలనీ కమిటీ సభ్యులు రామానుజన్ జగదీశ్వర్, మెంతుల వెంకటేశ్వర్లు, బో ల్లోజు కృష్ణమూర్తి, అనుమండ్ల రమేష్, వెలిశాల శివకుమార్,ఎదులాపురం నరసింహ చారి,బండి సోమయ్య, వాసం వినయ్, క్రీస్తు కుమార్, చంద్రయ్య, ఎదులాపురం మురళి, దాస్యం నారాయణస్వామి, పూల రఘుపతి, అంకం వైకుంఠం, గజ్జల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## 27వ డివిజన్లో మహిళలకు సంఘాలకు ఇందిరమ్మ చీరల పంపిణీ.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుమూల రేవంత్ రెడ్డి కోటి మంది మహిళలను కోటేశ్వర్లుగా చేస్తాం అనే లక్ష్యంతో మహిళలకు ఎన్నో ఉపాధి పథకాలు అందిస్తూ దానిలో భాగంగా మన ప్రియతమ నాయకురాలు అటవీ పర్యవాన దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మురళీధర్ రావు దంపతుల ఆదేశానుసారంగా మహిళా సంఘాలకు ఇందిరమ్మ చీరలు రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సెక్రటరీ మీసాల ప్రకాష్ 27వ డివిజన్ మాజీ కార్పొరేటర్ జారతి రమేష్ వరంగల్ వెజిటేబుల్ మార్కెట్ అధ్యక్షులు జారతి శ్రీను చేతుల మీదగా పంపిణీ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో కొమ్ము శ్రీధర్ కొమ్ము అమర్ పోలేపాక విశాల్ బజరంగ్ అర్పిలు ధనలక్ష్మి శ్రీదేవి వాణి అరుణ తదితరులు పాల్గొనడం జరిగింది.



## యోగ ప్రత్యేక గీతానికి ఆసనాలతో నృత్యాలు

### కొత్తపల్లికి అభినందనలు

**ఖమ్మం, నీలగిరి వార్త జూన్ 21:**

యోగా దినోత్సవం పురస్కరించుకొని ఖమ్మంలో పలు ప్రత్యేక సంస్థలు యోగా సంస్థలు ఆదివారం యోగా దినోత్సవం పాటించారు. స్థానిక సర్దార్ పటేల్ స్టేడియంలో జరిగిన యోగ కార్యక్రమాలలో జిల్లా ఆయుష్ శాఖ డాక్టర్ ఉపేందర్, డాక్టర్ పద్మావతి, డాక్టర్ కనకలక్ష్మి సిద్దార్థ యోగా కేంద్రం, పతంజలి యోగ సంస్థ, గురుదక్షిణ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో న్యాయవాది కె. ఆనంద ప్రసాద్, గురుదక్షిణ ఫౌండేషన్ బాధ్యులు, న్యాయవాది వంజాకు లక్ష్మీ నారాయణ, యోగా శిక్షకుడు ఆయుర్వేద వైద్యులు బాల రాజా పర్యవేక్షణలో వందలాది మంది యోగ శిక్షణలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయుష్ ఫార్మసీ అధికారి కవి రచయిత మిమిక్రీ కళాకారుడు కొత్తపల్లి కృష్ణారావు తన కవితను ఆలపించారు. అనంతరం వారు జిల్లా కలెక్టర్ ను కలిశారు ఆయుష్ శాఖ అధికారులు, అదనపు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధి డాక్టర్ వేణు మాధవ్ రావు తదితరులు అభినందించారు.



## వర్ధన్నపేట నియోజకవర్గ బి ఎల్ ఏ సన్నాహక సమావేశం.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

ఆదివారం వర్ధన్నపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బూత్ లెవల్ ఏజెంట్లు (బీూూ) కోసం నిర్వహించిన సన్నాహక సమావేశంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ డి సీసీ అధ్యక్షులు మహమ్మద్ అయూబ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మహ్మద్ అయూబ్ మాట్లాడుతూ ఓటరు జాబితా సవరణ (ూ×=) ప్రక్రియలో ప్రతి బీూూ చురుకుగా పనిచేసి అర్హులైన ప్రతి ఓటరును గుర్తించి వారి వివరాలను సక్రమంగా నమోదు చేయాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ సంస్థాగత బలోపేతానికి బూత్ స్థాయిలో సమర్థవంతంగా పని చేయాలని, పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో పార్టీ నాయకులు, బీూూలు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## కివి పబ్లిక్ స్కూల్ లో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని కరీమాబాద్ లో గల కివి పబ్లిక్ స్కూల్ నందు యోగా దినోత్సవ వేడుకలు గా జరిగినవి. ఈ వేడుకలను పాఠశాల ప్రిన్సిపల్ దాసి సతీష్ మూర్తి ప్రారంభించి ఒక ప్రాముఖ్యతను రోజువారీ జీవితంలో యోగ తప్పకుండా ఒక భాగం కావాలని ఇది విద్యార్థి దశ నుండే అలవాటు చేసుకుని అన్ని విధాలుగా సంసిద్ధులు కావాలని పిలుపునిచ్చారు ఇట్టి కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపల్ అన్నదేవర ప్రవీణ్ కుమార్ పాఠశాల డైరెక్టర్ దాసి రజనీ కోచ్ రవితేజ విద్యార్థిని విద్యార్థులు ఇతర అధ్యాపక బృందం పాల్గొన్నారు.







## ఎన్ హెచ్ ఆర్ సి(ఎన్జీఓ) ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ కు ఫోన్ కాల్ చేసి బెదిరింపులు.

### బెదిరింపులకు గురి చేసిన సలేంద్ర రాజు పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్.

### ఎన్ హెచ్ ఆర్ సి (ఎన్జీఓ) వరంగల్ జిల్లా జనరల్ సెక్రటరీ చెన్నూరి రవి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ (ఎన్జీఓ) ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ , వరంగల్ జిల్లా చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ ను ఫోన్ కాల్ చేసి భయభ్రాంతులకు గురి చేసిన వ్యక్తిని అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఎన్ హెచ్ ఆర్ సి (ఎన్జీఓ) వరంగల్ జిల్లా జనరల్ సెక్రటరీ చెన్నూరి రవి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా చెన్నూరి రవి మాట్లాడుతూ నర్సంపేట పట్టణానికి చెందిన సలేంద్ర రాజు అనే వ్యక్తి ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ వరంగల్ జిల్లా చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ కు ఫోన్ చేసి అసభ్య పదజాలంతో దూషించడంతో పాటు బెదిరింపులకు గురి చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. అంతటితో ఆగకుండా నా దగ్గర రౌడీ షీటర్లు ఉన్నారు నిన్ను కిడ్నాప్ చేసి చంపితే నీకు ఎవరు దిక్కు ఎవరురా అని బెదిరించినట్లు తెలిపారు. చంపేస్తా అని బెదిరింపులకు గురి చేసిన సలేంద్ర రాజు వల్ల జిల్లా చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ కు ప్రాణహాని ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పోలీసు ఉన్నతాధికారులు నిందితుడు సలేంద్ర రాజు పై చట్టబద్ధంగా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ హెచ్ ఆర్ సి (ఎన్జీఓ) వరంగల్ జిల్లా కౌన్సిల్ మెంబర్ మద్దెల శ్యామ్ కుమార్, నర్సంపేట డివిజన్ జనరల్ సెక్రటరీ కడారి సురేష్, డివిజన్ సెక్రటరీ బర్ల యాకయ్య, నర్సంపేట టౌన్ వైస్ చైర్మన్ నూనె రంజిత్ కుమార్ లు పాల్గొన్నారు



## ఆరోగ్యానికి మించిన ఆస్తి లేదు జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్

**ఖమ్మం, జూన్ 21:**

ఆరోగ్యానికి మించిన ఆస్తి లేదని, యోగతో ఆరోగ్యం సాధ్యమవుతుందని, ఆరోగ్యంతో అందమైన జీవితం సాధ్యపడుతుందని, ప్రతి ఒక్కరూ దైనందిన జీవితంలో యోగాను ఒక భాగంగా అలవర్చుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ తెలిపారు. ఆదివారం స్థానిక సర్దార్ పటేల్ స్టేడియంలో ఆయుష్, క్రీడల శాఖల ఆధ్వర్యంలో 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం -- 2026 కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ స్వయంగా యోగా ఆసనాలు చేస్తూ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగ అనేది కేవలం వ్యాయామం మాత్రమే కాదని, శారీరక ఆరోగ్యం, మానసిక ప్రశాంతత, క్రమశిక్షణతో కూడిన జీవన విధానమని అన్నారు.యోగా దినమున జరిగే కార్యక్రమంలో ఆయుష్ శాఖ వారు పాల్గొనేవారని, ఇక్కడ పౌర సమాజం నుండి పెద్ద సంఖ్యలో పాల్గొనడం శుభసూచకమని అన్నారు. వయస్సుతో సంబంధం లేకుండా చిన్న పిల్లల నుండి వృద్ధుల వరకు కార్యక్రమంలో పాలుపంచుకుంటున్నారని అన్నారు. ప్రతి ఒక్కరూ యోగాను దైనందిన జీవితంలో భాగం చేసుకుని ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి కృషి చేయాలని తెలిపారు. ప్రస్తుత కాలంలో మారుతున్న జీవనశైలి, ఆహారపు అలవాట్లు, సాంకేతిక సౌకర్యాల పెరుగుదల కారణంగా మనిషి శారీరక శ్రమకు దూరమవుతూ అనేక రకాల అనారోగ్య సమస్యలకు గురవుతున్నారని అన్నారు. ప్రతి మనిషికి ఉన్న అత్యంత విలువైన ఆస్తి ఆరోగ్యం అని, ఆరోగ్యం బాగోలేకపోతే జీవితంలో ఎంత సాధించినా దానిని పూర్తిగా ఆస్వాదించలేమని తెలిపారు. ఆరోగ్యంగా ఉండటమే ప్రతి వ్యక్తి జీవితానికి బలమైన పునాది అని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి సునీల్ రెడ్డి, డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవిబాబు, ఉప వైద్యాధికారి డా. వేణుమాధవ్, నోడల్ అధికారిణి డా. పద్మావతి, నేచురోపతి డాక్టర్ కనకమహాలక్ష్మి, జిల్లా అధికారులు, విద్యార్థులు, యువత, మహిళలు, యోగా సాధకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## కాకతీయ పట్టణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో కమర్షియల్ ఫ్లాట్ లకు వేలం.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

కాకతీయ పట్టణ అభివృద్ధి సంస్థ (కూడా) ఆధ్వర్యంలో హన్మకొండ బాలసముద్రంలోని ప్లాట్లు, అంబేద్కర్ భవన్ సమీప ప్రాంతంలో ఫ్లాట్ లను బహిరంగ వేలం ఆదివారం నిర్వహించబడింది.కూడా వైస్ చైర్మన్ హన్మకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి సమక్షంలో నిర్వహించిన ఈ వేలంపాటలకు బిడ్డర్ల నుంచి విశేష స్పందన లభించింది.

బాలసముద్రం ప్రాంతంలో ఉన్న కమర్షియల్ ప్లాట్ల విక్రయానికి గజానికి కనీస ధర రూ. 50,000గా నిర్ణయించారు. బహిరంగ వేలంలో పాల్గొన్న బిడ్డర్లు పోటీపడి ధరలను పెంచడంతో, గజానికి కనిష్టంగా రూ. 66,000 నుంచి గరిష్టంగా రూ. 97,000 వరకు ధర పలికింది. మొత్తం ఎనిమిది కమర్షియల్ ప్లాట్లను వేలానికి ఉంచగా, వాటిలో ఆరు ప్లాట్లు విక్రయమయ్యాయి.అదే విధంగా హన్మకొండ అంబేద్కర్ భవన్ సమీపంలోని కుడా ఆధీనంలో ఉన్న మూడు రెసిడెన్షియల్ ఫ్లాట్లను వేలానికి ఉంచగా, వాటిలో రెండు ఫ్లాట్ లను బిడ్డర్లు కొనుగోలు చేశారు. చదరవు అడుగుకు రూ 4,200 చొప్పున వేలం పాటలో విక్రయమయ్యాయి వేలంపాటలో పాల్గొనదలచిన బిడ్డర్లు ముందస్తుగా నిర్ణయించిన ధరావత్తు (జవీణ) చెల్లించి పాల్గొన్నారు. పారదర్శకంగా, నిబంధనల ప్రకారం నిర్వహించిన ఈ వేలంపాటల ద్వారా కుడాకు ఆదాయం సమకూరనున్నట్లు అధికారులు తెలిపారు. వేలంపాటలో విజయవంతంగా ప్లాట్లు, ఫ్లాట్ లు, కొనుగోలు చేసిన బిడ్డర్లకు కుడా వైస్ చైర్మన్ ఒ హన్మకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి కేటాయింపు (అలాట్‌మెంట్) పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా కొనుగోలుదారులను అభినందించిన విసి, కాకతీయ పట్టణ అభివృద్ధి సంస్థ అభివృద్ధి చేసిన ఫ్లాట్ లు, ప్లాట్లపై ప్రజలు చూపుతున్న విశ్వాసానికి కృతజ్ఞతలు తెలిపారు. పారదర్శక విధానంలో నిర్వహించిన వేలంపాటల ద్వారా ప్రజలకు మెరుగైన పెట్టుబడి అవకాశాలు కల్పించడంతో పాటు పట్టణాభివృద్ధికి అవసరమైన వనరులు సమకూరుతున్నాయని పేర్కొన్నారు.ఈ సందర్భంగా కూడా వైస్ చైర్మన్ చాహత్ బాజ్‌పాయి మాట్లాడుతూ, కూడా అభివృద్ధి చేస్తున్న మౌలిక సదుపాయాలు, ప్రణాళికాబద్ధమైన లేఅవుట్లు మరియు నగర విస్తరణ అవకాశాల కారణంగా కూడా ప్లాట్లకు ప్రజల్లో మంచి ఆదరణ లభిస్తోందన్నారు. భవిష్యత్తులో కూడా ప్రజలకు మరిన్ని నాణ్యమైన పట్టణాభివృద్ధి అవకాశాలు అందుబాటులోకి తీసుకురావడానికి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో కూడా ముఖ్య పట్టణ ప్రణాళిక అధికారి (సీపీవో) అజిత్ రెడ్డి, కుడా అధికారులు, సిబ్బంది, బిడ్డర్లు ఇతర సంబంధిత ప్రతినిధులు పాల్గొన్నారు.





# తండ్రి అడుగుజాడల్లో తనయుడు

దారం శ్రీనివాస్ రెడ్డి

చైర్మన్, ఉద్యోగుల జేఏసీ, కరీంనగర్

నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి



తండ్రి ఎన్నో సంవత్సరాలుగా కష్టపడి సంపాదించిన పేరు, ప్రతిష్ఠను నిలబెట్టడంతో పాటు తనదైన ముద్ర వేయడానికి కుమారుడు కృషి చేస్తున్నాడు. చిన్ననాటి నుంచే తండ్రి పనితీరును దగ్గరగా గమనించిన అతడు, అదే విలువలు, క్రమశిక్షణ, సేవాభావంతో ముందుకు సాగుతున్నాడు. కీర్తిశేషులు దారం నరసింహారెడ్డి (చిన్న సార్) కి నివాళి,ఫాదర్స్ డే మరియు అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా మధుర స్మృతులను స్మరించుకుంటూ, వారి కుమారుడు దారం శ్రీనివాస్ రెడ్డి, ఉద్యోగుల జేఏసీ చైర్మన్ మరియు తెలంగాణ ఎన్జీవోల సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు, తనకు జన్మనిచ్చిన తండ్రికి భావోద్వేగపూర్వకంగా నివాళులర్పించారు. గ్రామంలో అందరికీ "చిన్న సార్"గా సుపరిచితులైన దారం నరసింహారెడ్డి ఉపాధ్యాయుడిగా ఎందరో విద్యార్థుల జీవితాలకు వెలుగులు నింపడమే కాకుండా, కుటుంబ సభ్యులకు క్రమశిక్షణ, కష్టపడే తత్వం, ఆత్మవిశ్వాసం, ఆరోగ్యకరమైన జీవన విధానం వంటి విలువలను అందించారని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "జీవితం వడ్డించిన విస్తరి కాదని, గమ్యం చేరాలంటే నిరంతరం,శ్రమించాల్సిందేనని, కష్టం మనాధీనం -- ఫలితం దైవాధీనం అని మా నాన్నగారు ఎప్పుడూ బోధించేవారు. జీవితంలో ఎదురయ్యే అవరోధాలు, అవమానాలు,అపజయాలను ఎదుగుదలకు దారితీసే పరీక్షలుగా భావించాలని, పడిపోతే నిలబడడం, ఓడిపోతే గెలవడం నేర్చుకోవాలని చెప్పిన ఆయన బోధనలు నేటికీ నాకు మార్గదర్శకంగా నిలుస్తున్నాయి" అని పేర్కొన్నారు. భౌతికంగా దూరమైనా ఆయన నేర్పిన జీవిత పాఠాలు, విలువలు, ప్రేమ ఎప్పటికీ తనతోనే ఉంటాయని అన్నారు.

అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా దారం నరసింహారెడ్డి తరచూ చెప్పే "ఆరోగ్యమే మహాభాగ్యం" అనే సందేశాన్ని గుర్తు చేసుకుంటూ ప్రజలందరూ యోగాను దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. శారీరక, మానసిక ఆరోగ్యానికి యోగా ఎంతో ఉపయుక్తమని, ఆరోగ్యంగా జీవించడం ద్వారా ఆనందకరమైన జీవితాన్ని గడపవచ్చని పేర్కొన్నారు. ఆయనకు నిజమైన నివాళి అని పేర్కొంటూ అందరికీ ఫాదర్స్ డే మరియు అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# కోటి రాణి పార్కులో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు

నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి జూన్ 21:

అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా బజరంగ్ సేన తెలంగాణ, ఆర్ఎస్ఎస్ మహావీర్ శాఖ, రాణి పార్క్ వాకర్స్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో కోటి బ్యాంక్ స్ట్రీట్, రాణి పార్కులో యోగా కార్యక్రమాన్ని నిర్వహించాయి. ఆరోగ్యకరమైన మనస్సు, శరీరం కోసం యోగా ప్రాముఖ్యతను ప్రోత్సహించడానికి ప్రజలు, స్వచ్ఛంద కార్యకర్తలు ఏకమై ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా.. ఆర్ఎస్ఎస్ సీనియర్ నాయకుడు హన్మంత్ రావు, బజరంగ్ సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. ఆర్. లక్ష్మణ్ రావు, రాము, మహేష్, కృష్ణ, హనుమంత్ రావు, పాండే, బసవరాజ్, ఇతర ప్రముఖులు యోగా కార్యక్రమంలో పాల్గొని యోగాను దైనందిన జీవితంలో భాగం చేసుకోవడం యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు. యోగాను ఒక జీవన విధానంగా స్వీకరించి, ఆరోగ్యకరమైన సమాజానికి దోహదపడతామని సామూహిక ప్రతిజ్ఞ చేశారు.



# ఆర్టీసీ ఎలక్ట్రికల్ బస్ ప్రమాదం బాధాకరం..

## టి ఎ వై ఎస్ జిల్లా అధ్యక్షులు క్యాదాసి ప్రభాకర్

నీలగిరి వార్త కరీంనగర్



కరీంనగర్ సమీపంలోని అల్గునూర్ వద్ద జరిగిన ఎలక్ట్రిక్ బస్ ప్రమాద ఘటన అత్యంత దురదృష్టకరమైనది, బాధాకరమైనది, కలచివేసే సంఘటన. ప్రజల ప్రాణాలను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చాల్సిన ప్రజా రవాణా వ్యవస్థలో ఇలాంటి ఘటన చోటుచేసుకోవడం చాలా ఆందోళనకరం. సాంకేతిక అభివృద్ధి పేరుతో ప్రజలకు అందిస్తున్న ఎలక్ట్రిక్ బస్సులు భద్రతా ప్రమాణాల విషయంలో ఎంత వరకు నమ్మకంగా ఉన్నాయో అనే అనుమానాలను ఈ ఘటన మరింత బలపరిచింది. ప్రజలు ఆర్టీసీని నమ్మి ప్రయాణిస్తారు. ముఖ్యంగా పేదలు, మధ్యతరగతి కుటుంబాలు, ఉద్యోగులు, విద్యార్థులు, మహిళలు, వృద్ధులు -- వీరందరికీ ఆర్టీసీ ఒక ప్రధాన ఆధారం. అలాంటి ప్రజా రవాణా బస్సులలోనే ప్రమాదాలు జరగడం అనేది చాలా తీవ్రంగా పరిగణించాల్సిన విషయం. ఒక ఎలక్ట్రిక్ బస్సు అంటే కేవలం కొత్త టెక్నాలజీ కాదు; అది ప్రజల భద్రతకు కూడా సమానంగా బాధ్యత వహించాల్సిన వాహనం. కానీ అల్గునూర్ ఘటన చూస్తుంటే, సాంకేతిక నిర్వహణ, బ్యాటరీ సేఫ్టీ, ఎలక్ట్రికల్ సిస్టమ్ తనిఖీలు, అత్యవసర భద్రతా ఏర్పాట్లు అన్నీ సరైన విధంగా అమలవుతున్నాయా అనే ప్రశ్నలు ముందుకు వస్తున్నాయి. ఈ ప్రమాదం వెనుక ఉన్న అసలు కారణాలను ప్రభుత్వం, ఆర్టీసీ ఉన్నతాధికారులు వెంటనే ప్రజల ముందుకు తీసుకురావాలి. ఎలక్ట్రిక్ బస్సులో బ్యాటరీ వ్యవస్థ, వైరింగ్, చార్జింగ్ మెకానిజం, కంట్రోల్ యూనిట్, ఫైర్ సేఫ్టీ పరికరాలు అన్నీ సక్రమంగా ఉన్నాయా? బస్సు ఫిట్‌నెస్ పరీక్షలు సమయానికి జరిగాయా? డిపో స్థాయిలో సాంకేతిక తనిఖీలు జరిగాయా? ప్రమాదానికి ముందు ఏవైనా హెచ్చరిక సంకేతాలు ఉన్నాయా? ఇవన్నీ పూర్తిగా విచారణ చేయాలి.

ఐ వి వై( సి బి ఎస్ సి ) సిద్ధార్థ విద్యా సంస్థల ఆధ్వర్యంలో....

# యోగా దినోత్సవం, ఫాదర్స్ డే వేడుకలు.





నీలగిరి వార్త కరీంనగర్

ఈషా ఫౌండేషన్ సహకారంతో ఘనంగా యోగా దినోత్సవం , మరియు ఫాదర్స్ డే వేడుకలు ....ఈ షా స్ఫూర్తితో ఐ వి వై లో ఆరోగ్యోత్సవం , ఒకే వేదికపై యోగ సాధన ...ఫాదర్స్ డే వినూత్న కార్యక్రమాలు .యోగాసనాల ఉత్సాహం తండ్రుల చిరునవ్వుల సందడి , ఐ వి వై లో ప్రత్యేక వేడుకలు ..కరీంనగర్ సీతారాంపూర్ లోని ఐ వి వై విద్యా సంస్థల, మరియు సిద్ధార్థ విద్యా సంస్థల ఆధ్వర్యంలో ఈ షా ఫౌండేషన్ సహకారంతో 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం మరియు ఫాదర్స్ డే వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి .ఈ కార్యక్రమానికి పాఠశాల వ్యవస్థాపకులు పసుల ౨హేష్ ,కో చైర్మెన్ దాసరి శ్రీపాల్ రెడ్డి , డైరెక్టర్ పసుల జయ శ్రీ , స్వప్న ,, ప్రిన్సిపల్ లలిత ,, ఈషా ఫౌండేషన్ గురువుల సమక్షంలో జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు . ఈ సందర్భంగా ఈ షా ఫౌండేషన్ గురుకులానికి చెందిన హాఠ యోగ శిక్షకులు పృధ్వి , ప్రణవి ఓంకారంతో ప్రారంభించి సూర్య నమస్కారాలు , భుజంగాసనం , వృక్షాసనం , త్రికోణాసనం , వజ్రాసనం తడాసనం తదితర యోగాసనాలను అందరితో చేయించి వాటి వల్ల కలిగే శారీరకమానసికప్రయోజనాలను వివరించారు . విద్యార్థులువారి, తల్లిదండ్రులు ,మరియుఉపాధ్యాయులుఉత్సాహంగా పాల్గొని యోగాభ్యాసం చేశారు .ఈ సందర్భంగా ఐ వి వై విద్యాసంస్థలవ్యవస్థాపకులు పసుల మహేష్ , మరియు కో చైర్మన్ శ్రీ దాసరి శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ నేటి వేగవంతమైన ప్రపంచంలో పిల్లలకు మార్కులతో పాటు మానసిక ప్రశాంతత కూడా అవసరం అని , ఆ ప్రశాంతతను అందించే గొప్ప సాధనం యోగ అని ప్రతిరోజు యోగా చేస్తే శరీరం దృఢంగా మారి మనసు ప్రశాంతంగా ఉంటుందని , తద్వారా ఆత్మవిశ్వాసం పెరుగుతుందని , ఆరోగ్యవంతమైన విద్యార్థులే రేపటి శక్తివంతమైన భారత దేశానికి పునాదులని , యోగ శరీరాన్ని నిలబడితే తండ్రి మన జీవితాన్ని నిలబెట్టి మనకు బాధ్యతను నేర్పిస్తాడని , మన ఆశలకు బలం ఇస్తాడని , మన భవిష్యత్తు కోసం శ్రమిస్తాడని ఈ రెండు కార్యక్రమాలు ఒకే వేదికపై జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని విద్యార్థుల తల్లిదండ్రులకు ఫాదర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు .అనంతరం ఫాదర్స్ డే సందర్భంగా విద్యార్థుల తండ్రుల కోసం పాఠశాల యజమాన్యం పలు వినోదాత్మక మరియు సృజనాత్మకత పోటీలు , ఆటలు నిర్వహించగా వారు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు . విజేతలకు పాఠశాల చైర్మన్ ఫాదర్స్ డే గుర్తుగా జ్ఞాపికలు అందజేసి అభినందించారు .యోగా సందేశం తో ఆరోగ్యాన్ని , ఫాదర్స్ డే సందేశం తో కుటుంబ విలువలను విద్యార్థులకు చేరవేసిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఇతరులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# పదో తరగతి అనంతర విద్యా అవకాశాలపై అవగాహన సదస్సు

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

సిద్దిపేట జిల్లా ఎన్సాన్‌పల్లి గ్రామంలోని పీఎంశ్రీ టీజీ రెసిడెన్షియల్ స్కూల్ జూనియర్ కాలేజ్ గర్ల్స్ లో 9వ మరియు 10వ తరగతి విద్యార్థినుల కోసం "పదో తరగతి తర్వాత విద్యా అవకాశాలు" అనే అంశంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినులు శ్రీనిత్య, సంధ్య, సాత్విక, అమూల్య, హారిణి, వైష్ణవి, అక్షిత, లోహిత, శ్రుతి పాల్గొని వివిధ అంశాలపై ప్రసంగించారు. పదో తరగతి అనంతరం ఇంటర్మీడియట్ మరియు డిప్లొమా కోర్సుల ప్రాధాన్యత, వాటి ప్రయోజనాలు, భవిష్యత్ ఉద్యోగ అవకాశాలు మరియు ఉన్నత విద్యకు సంబంధించిన వివరాలను విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే విధంగా వివరించారు. అలాగే కంప్యూటర్ సైన్స్ (సిఎస్ఈ) రంగంలో ఉన్న అవకాశాలు, ప్రోగ్రామింగ్ భాషలు, వెబ్‌సైట్ అభివృద్ధి, సాంకేతిక నైపుణ్యాల ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు. విద్యార్థులు తమ ఆసక్తులకు అనుగుణంగా సరైన విద్యా మార్గాన్ని ఎంచుకోవాలని సూచించారు. వేదికపై ధైర్యంగా మాట్లాడే నైపుణ్యాన్ని పెంపొందించుకోవడం, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగడం మరియు ఉన్నత లక్ష్యాలను సాధించేందుకు కృషి చేయాలని విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమం విద్యార్థినులలో మంచి స్పందనను పొందగా, భవిష్యత్ విద్యా ప్రణాళికలపై స్పష్టతను కల్పించిందని ఉపాధ్యాయులు అభినందించారు.









# నేడు ఆచార్య జయశంకర్

తెలంగాణ సిద్ధాంత కర్త-
విశ్వబ్రాహ్మణ ముద్దు బిడ్డ ప్రత్యేక
రాష్ట్ర ఉద్యమ ఆదర్శమూర్తి...

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

ప్రొఫెసర్ కొత్తపెల్లి ఆచార్య జయశంకర్ సార్ వర్ధంతి సందర్భంగా ఆయనకు ఇవే బీసీ సాధికారిత సంఘం పక్షాన మా వినమ్ర నివాళులు.

పొలాస నరేందర్ ఇంచార్జి బీసీ సాధికారిత సంఘం ఉత్తర తెలంగాణ జిల్లాలు మూడు తరాల ఉద్యమ వారధి నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజల స్వరాష్ట్ర ఆకాంక్షను ప్రపంచ స్థాయిలో వినిపించిన శక్తి తెలంగాణ సిద్ధాంతకర్త జయశంకర్ సార్ అని ఉత్తర తెలంగాణ జిల్లాల బీసీ సాధికారిత సంఘం ఇంచార్జీ పొలాస నరేందర్ అన్నారు. తెలంగాణ ఉద్యమ భావజాల వ్యాప్తికి జీవితాంతం కృషి చేసిన చిరస్మరణీయ వ్యక్తి తెలంగాణ జాతిపిత,విశ్వబ్రాహ్మణ ముద్దు బిడ్డ , సబ్బండ వర్గాల ఆశాజ్యోతి స్వర్గీయ ప్రొఫెసర్ కొత్తపెల్లి జయశంకర్ సార్ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయునికి బీసీ సాధికారిత సంఘం ఘన నివాళులు అర్పించడం జరిగిందని నరేందర్ అన్నారు. సమైక్య రాష్ట్రంలో తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని ఎలుగెత్తి చాటి తెలంగాణ ప్రజలను జాగృతపరచి, రాష్ట్ర సాధన కోసం జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు జయశంకర్ సార్ అని నరేందర్ అన్నారు. దశాబ్దాలపాటు తెలంగాణ రాష్ట్ర ఆవశ్యకతను ప్రపంచానికి చాటిన మహోన్నత ఉద్యమ శిఖరం తెలంగాణ సిద్ధాంతాన్ని విశ్వవ్యాప్తి చేసిన తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య జయశంకర్ కు నరేందర్ జోహార్లు హర్పించారు.



# సాయి రూప ట్రస్ట్ అన్నప్రసాదం వేదిక

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని మధ్యాహ్నం నిరాశ్రయులకు మరియు ఆకలితో అలమటిస్తున్న అన్నార్తులకు, వీధియాచకులకు అన్నప్రసాదశీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రాజన్న ఆలయం ఆవరణంలో సాయిరూప చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం రోజున అన్న ప్రసాదం వాటర్ బాటిల్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ట్రస్ట్ నిర్వాహకులు పిల్లీ బాబురావు మాట్లాడుతు వారి పేరు మీద అన్న ప్రసాదం వాటర్ బాటిల్స్ యాచాకులకి పంపిణి చేయడం జరిగింది అలాగే ప్రతి దాతలకు పేరు పేరు నా ధన్యవాదములు ఈ రోజు మాకు సహకరించిన దాతలు సాబున్ కార్ సాయి ప్రసాద్ పుట్టినరోజు సందర్భంగా మాకు ఈ కార్యక్రమం సహకరించారు ఈ కార్యక్రమం లో ట్రస్టు కోశాధికారి దూలం భూమేష్ గౌడ్, ఎద్దండి రాజు, సాబున్ కార్ శ్రీనివాస్ ,వాసాల హరిప్రసాద్ గొశీటీ నవీన్ తదితరులు పాల్గొన్నారు

